epaper.aakshitha.com
www.aakshitha.com
People's voice
ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 88 | ఆదివారం 5, జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | ఉత్తరాంధ్ర | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00






# పోలవరంతో భద్రాచాలనికి ముప్పు

- ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం
- బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
- అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
- ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

వార్త 2లో

పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు.



## నాంపల్లి కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

బెయిల్ మంజూరు కావడంతో హీరో అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయి పూచీకత్తు సమర్పించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఏ11గా ఉన్న అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.

వార్త 2లో



## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

- గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు
- గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది
- గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ

2లో



సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శ్రీశ్రీ సుదర్శన లక్ష్మీ నారసింహ దివ్య స్వర్ణ విమాన గోపురం మహా కుంభాభిషేక మహోత్సవానికి ఆహ్వానించిన మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో, అర్చకులు. ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు యాదగిరిగుట్టలో జరగనున్న శ్రీశ్రీ సుదర్శన దివ్యవిమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక కార్యక్రమం



## మహిళల ఆర్థిక బలోపేతానికి సిఎం కృషి

సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిశ్చయించుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు.

వార్త 2లో



## హైడ్రా మరో కీలక నిర్ణయం

సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్

2

## ప్రజాప్రతినిధుల క్వార్టర్లకు నోటీసులు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ప్రజా ప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్‌గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్స్టిటీషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు.



## సీఎం రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి : కేటీఆర్



## ఢిల్లీ ఎన్నికల కోసం 29మందితో బిజెపి జాబితా

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ 29 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసింది.

వార్త 2లో

## మా సీఎం అభ్యర్థి ఎప్పటికీ కేసీఆరే : కేటీఆర్

హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :

సీఎం రేసులో తాను, కవిత ఉన్నట్లు తప్పుడు ప్రచారం జరుగు తోందని కేటీఆర్ అన్నారు. ఎప్పటికీ కేసీఆరే తమ సీఎం అభ్యర్థి అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌కు తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఫార్ములా-ఈ రేసు కేసులో విచారణకు హాజరవ్వాలా లేదా అనే విష యంపై న్యాయ నిపుణులతో చర్చిస్తున్నట్లు తెలిపారు. తనపై తప్పుడు కేసులు పెట్టారని, అరెస్ట్ చేయాలని కుట్ర పన్నారని ఆరోపించారు.






## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

- ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
- తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి

4లో



8

## వ్యవసాయ భూములకే రైతుభరోసా

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్

# సీఎం రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి : కేటీఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి లాంటి వారికి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసునని, కాళేశ్వరం గురించి అవాక్కులు, చవాక్కులు మాట్లాడినందుకు తెలంగాణ ప్రజలకు చెంపలేసుకొని క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపునకు జలమండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత విషం చిమ్మినా.. తెలంగాణ దాహం తీరుస్తోంది మన కాళేశ్వరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లన్నసాగర్ వద్దని నిరాహార దీక్షలు మీరు చేసినా నేడు మహనగర దాహార్తి తీరుస్తున్న వరప్రదాయిని మల్లన్నసాగర్ అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసినా.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడైనా చెంపలేసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పు అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. కాళేశ్వరం కూలిపోయిందని కాకమ్మ కథలు చెప్పావు. లక్ష కోట్ల నష్టం వాటిల్లిందని అబద్ధపు ప్రచారాలు చేశావు.. అధికారం కోసం కాళేశ్వరాన్ని నిందించినా.. నేడు ప్రజల దాహార్తి తీర్చే ఏకైక అస్త్రం కాళేశ్వరం అయిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# నాంపల్లి కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

## ష్యూరిటీలపై సంతకం చేసిన బన్నీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బెయిల్ మంజూరు కావడంతో హీరో అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయి పూచీకత్తు సమర్పించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఏ11గా ఉన్న అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో పూచీకత్తు సమర్పించేందుకు, మేజిస్ట్రేట్ ముందు కొన్ని పత్రాలపై సంతకాలు చేసేందుకు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. రెండు ష్యూరిటీలను, వ్యక్తిగతంగా బాండ్ ను బన్నీ సమర్పించారు. అల్లు అర్జున్ పర్సనల్ మేనేజర్ మరొక ష్యూరిటీ ఇచ్చారు. అల్లు అర్జున్ వెంట ఆయన మావయ్య చంద్రశేఖర్ రెడ్డి, ఉన్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈలోపు రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును అల్లు అర్జున్ ఆశ్రయించారు. ఓవైపు పోలీసుల తరపు న్యాయవాదులు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. బన్ని తరపు న్యాయవాదులు మాత్రం బెయిల్ కోసం గట్టిగా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చివరకు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ష్యూరిటీస్ సమర్పించేందుకు అల్లు అర్జున్ కోర్టుకు చేరుకున్నారు.ఇప్పటికే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

# మహిళల ఆర్థిక బలోపేతానికి సిఎం కృషి

## వ్యాపారాలకు వీలుగా వడ్డీలేని రుణాలు

## మంత్రి సీతక్క వెల్లడి

**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిశ్చయించుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహిళా సంఘాలకు 19 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ. 35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మహిళ సాధికరితకు రూ. 80 కోట్ల నిధులు మంజూరు చేశారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలు ఎదుగుతుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుంటున్నారని దుయ్యబట్టారు. ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులది అని ఆరోపించారు. రైతులకు 21 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో గుట్టలకు, రోడ్లకు రైతు బంధు ఇచ్చారు.. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ప్రభుత్వం పై 24 వేల కోట్లు భారం పడిందని అన్నారు. మరోవైపు.. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై బురద జల్లుతున్నరన్నారు. మహిళలు తలుచు కుంటే ఇంటినే కాదు, సమాజాన్ని, దేశాన్ని సైతం ఏలగలరని మంత్రి సీతక్క తెలిపారు.

# ఢిల్లీ ఎన్నికల కోసం 29 మందితో బిజెపి జాబితా

## సిఎం అతిషిపై బరిలో రమేశ్ బిధూరి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ 29 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థి రమేష్ బిధూరిని బీజేపీ నిలబెట్టింది.ఈ జాబితాలో బీజేపీ న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మను బరిలోకి దింపింది. ఆప్ అభ్యర్థి అరవింద్ కేజీవ్రాల్‌పై పర్వేష్ వర్మ పోటీ చేయనున్నారు. ఈ స్థానంలో సందీప్ దీక్షిత్‌ను కాంగ్రెస్ బరిలోకి దింపింది. మరోవైపు దుష్యంత్ గౌతమ్ కరోల్ బాగ్ నుంచి, మంజిందర్ సింగ్ సిర్సా రాజౌరీ గా÷-డ్గ÷న్ నుంచి, కైలాష్ గెహ్లాట్ బిజ్వాసన్ నుంచి పోటీ చేయనున్నారు. కరోల్ బాగ్ నుంచి దుష్యంత్ గౌతమ్, రాజౌరీ గా÷-డ్గ÷న్ నుంచి మంజిందర్ సింగ్ సిర్సా, బిజ్వాసన్ నుంచి కైలాష్ గెహ్లాట్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ సహా పలువురికి టిక్కెట్లు ఇవ్వబడ్డాయి. ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు అల్కా లాంబా పోటీ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ శుక్రవారం ప్రకటించింది. అల్కా కాంగ్రెస్‌ను వీడి 2013లో ఆప్‌లో చేరి 2015లో చాందినీ చౌక్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. గత ఎన్నికల్లో చాందినీ చౌక్ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ 48 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ముందుగా రెండు జాబితాలను విడుదల చేసి 47 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాపై జంగ్‌పురా నుంచి ఫర్హాద్ సూరీని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది. కాగా, బీజేపీ సర్దార్ తర్వీందర్ సింగ్ మార్వాను రంగంలోకి దించింది.

# ఆలయాల ఆధునీకరణకు పెద్దపీట

## కనకదుర్గమ్మను దర్శించుకున్న ఆనం

విజయవాడ, **అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలోని ఆలయాల ఆధునికీకరణ, అభివృద్ధి, మెరుగైన సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. కొత్త ఏడాదిలో తొలిసారిగా ఇంద్రకీలాద్రికి వచ్చిన మంత్రికి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇన్‌ఛార్జి ఈవో రామచంద్ర మోహన్, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. దర్శనం పూర్తయ్యాక మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆ దుర్గమ్మను కోరుకున్నట్లు చెప్పారు. అనంతరం ఆలయ అధికారులతో సమావేశమైన ఆనం.. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని.. భక్తులతో సెక్యూరిటీ సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# పోలవరంతో భద్రాచాలనికి ముప్పు

## ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం

## బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు

## అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు

## ఉన్నతాధికారులతో సిఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

## గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు

## గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది

## గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ







**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలిమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలిమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

# హైడ్రా మరో కీలక నిర్ణయం

## సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్

హైదరాబాద్, **అక్షిత ప్రతినిధి :**

హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్న 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

## రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**






రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్%డ% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్ భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్ భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ..ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్...!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఆర్డీవో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శనివారం రోజున ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జనగాం సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా.... కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం, హుస్సేన్ తహసీల్దార్ జనగాం, సహాయ అధికారి కలెక్టర్ కార్యాలయం, అధికారి (సూపరింటెండెంట్) ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గోపరాజు శ్రీనివాస రావు.



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శనివారం రోజు బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను మర్యాద పూర్వకంగా కలిసిన బిఆరెస్ నాయకులు గోపరాజు శ్రీనివాస్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

## వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**






ప్రజలు అందించే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం లింగాల ఘన్పూర్ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, కేసుల దర్యాప్తు వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసుల వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ కై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, అలాగే దొంగతానాల నిర్వరణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని. కేసుల దర్యాప్తు విషయం అలసత్వం వహించొద్దని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నిజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ , సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఐ శ్రవణ్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

## డిఎంహెచ్ఓ డా, సాంబశివరావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ పోర్ట్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యటించి వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము, అస్తమ, శ్వాస కోస వ్యాధులు, హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుంది. కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్, గ్లౌజెస్ ,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని కోరినారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ రమ్య, డెమో అనిల్ కుమార్ ,సిబ్బంది పాల్గొన్నారు.



# కేటీఆర్ పైన పెట్టింది దేశకంలోనే చెత్త కేసు

## రైతు భరోసా పై ప్రశ్నిస్తారనే కేటీ ఆర్ పై కేసులతో పక్కదారి పట్టిస్తున్నారు.

## మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కే టీ ఆర్,పైన పెట్టిన కేసు దేశకంలోనే చెత్త కేసుఅని.అందులో ఎక్కడా అవినీతి కనబడలేదని. అసలు రైతులకు షరతులు పెట్టడమే దుర్మార్గమైన చర్యని. రైతు భరోసా పై ప్రశ్నిస్తారనే భయంతోనే కే టీ ఆర్, పై కేసులతో పక్కదారి పట్టిస్తున్నారని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు. కే టీ ఆర్ పై అక్రమ కేసులు, అడ్డగోలుగా అప్పులు, రైతు భరోసా, రైతుబంధు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తీవ్రంగా కండిస్తూ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం అయన విలేకరులతో మాట్లాడారు. మోడీ సహకారంతోనే రేవంత్ కేసులు పెడుతున్నారని.రాష్ట్రంలో చోటే భాయ్ బడే భాయ్ కలిసి ఆడుతున్న నాటకాలన్నారు. అక్రమ కేసులు పెడితే చివరకు రేవంత్ నెరస్థుడైతాడని.ఫాల్స్ కేసులు పెడితే నష్టపోయేది మీరే అని హెచ్చరించారు. వంద శాతం రైతు బంధు ఇస్తే ఆ లెక్కలు బయటపెట్టాలని.రైతు భరోసా ఎగ్గొట్టడానికే కేసులను ముందుకు తెస్తున్నారన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చినప్పుడు ఏ కండీషన్లు పెట్టలేదని. కానీ ఇప్పుడు అన్ని కొర్రీలు పెడుతున్నారన్నారు. పూర్తి స్థాయిలో రైతు బంధు ఇవ్వలేదని. అన్ని లెక్కలు బయటకు తీసి నిలదీస్తామన్నారు. హామీ ఇచ్చి మోసం చేస్తున్న వారి భరతం పట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అడ్డగోలుగా అప్పులు చేసి ఇచ్చిన హామీలు అమలు చేయక జేబులు నింపుకుంటున్నారన్నారు. మేము చేసిన అప్పులకు ఆస్తులు కనపడుతుంటే కాంగ్రెస్ చేసిన అప్పులు ఎక్కడికి పోతున్నాయని ప్రశ్నించారు. కెసిఆర్ తెచ్చిన అప్పుకు ఆస్థి కనబడుతుందని. రేవంత్ ప్రభుత్వం చేసిన 1.28 లక్షల కోట్ల అప్పులతో ఏం చేశారో చెప్పగలరా. ఏ ఒక్క అభివృద్ధి, సంక్షేమానికన్నా వినియోగించారా అన్నారు. అడ్డగోలుగా అప్పులు చేసి ఢిల్లీ ఏఐసీసీ కి కప్పం కట్టి కాంగ్రెస్ ఎన్నికల కోసం వాడుకుంటున్నారన్నారు. ప్రమాణ పత్రాలు, కండీషన్లు పెట్టకుండా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎగ్గొట్టెందుకే మీడియా లో అనవసర చర్చలు పెడుతున్నారని.వరంగల్ డిక్లరేషన్ లో కూడా ఎంలాంటి కండిషన్లు చెప్పలేదన్న విషయాన్నీ గుర్తుచేశారు. విడతల వారీగా మాఫీలంటూ.ఇచ్చే డబ్బుల లెక్కలల్లో మార్పు చేసిన పాపం కాంగ్రెస్ పార్టీదన్నారు. లబెట్టుకోలేదని. ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేసి స్వలాభం కోసం స్వార్ధరాజకీయాలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ దుర్మార్గలను ఎండగట్టెందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా అయన పిలుపునిచ్చారు.

# 12,13,14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆశీర్వద సువార్త స్వస్థత సభలు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణ కేంద్రం లోని రెవ. డా. పి. జాన్ మార్క్ డబ్ల్యు. యం. చర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ మరియు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా లు కన్వీనర్లు గా 2025 జనవరి నెలలో తేది 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో సహోదరులు హ్యారీ గోమ్స్ ప్రసంగికులుగా హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆశీర్వద సువార్త స్వస్థత సభలు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జరిగే సభల నిమిత్తం గెట్ టూ గెదర్ మీటింగ్ ఏర్పాటు చేయగా ఈ మిట్టింగ్ లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు, మన్నా చర్చ్ సీనియర్ దైవజనులు బిషప్ సాల్మన్ రాజు, గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, పాస్టర్ బి. జోవహర్ పాల్,రెవ. మిట్టగడుపుల హొజర్య, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ. డా ధరవత్ లాకు నాయాక్ లు ప్రార్థించి విజయవంతం చేయాలనీ పిలుపునిస్తూ పాంప్లెట్స్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో రెవ. డా. రెమడాల రూబెన్,పాస్టర్ జి. బాబు రావు, పాస్టర్ రాజా బాబు,పాస్టర్ వి. పిలిఫ్, రెవ. డా. పంది మార్క్,చివ్వేంల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్,పాస్టర్ తలకప్పల దయాకర్, పాస్టర్ బానోత్ శామ్యూల్,బానోత్ సుధాకర్,ధరవాత్ నాగు నాయక్,పాస్టర్ యం.రూబెన్,పాస్టర్ కొండేటి లాజర్,సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో విద్యానగర్ నందు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, నిత్యంప్రజలకుఅందుబాటులో వుండే బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్ జన్మదిన వేడుకలను శనివారం నాడు ఘనంగానిర్వహించారు. ఆయన నివాసం వద్ద పలువురు ప్రముఖులు, పార్టీ నాయకులు అభిమానులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పలు స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు, వ్యాపార సంస్థల ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయం నందు జరిగిన వేడుకలలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గండూరి క్రపాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, వల్దాస్ జాని, తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ ద్వారా స్వయం ఉపాధి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

మడికొండలో 46 వ డివిజన్ లో సిరి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచిత కుట్టు శిక్షణ కేంద్రము లో శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు బహుకరించారు. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ మునిగాల సరోజన మౌనిక అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.గత సెప్టెంబర్ మాసం నుండి నేటి వరకు మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులందరికీ సర్టిఫికెట్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ప్రభాకర్ మాట్లాడుతూ మహిళలంతా చైతన్యవంతమై బ్యాంకు లోన్ తీసుకునే అవకాశాలు ఏర్పాటు చేస్తామని సూచించారు. వారి అవసరాల కై లింకేజీ లోన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ మహిళలు ప్రతి రోజు రెండు గంటలు సమయం కేటాయించి ఈ మూడు నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ కూడా లింకులోను ఉచిత కుట్టుమిషన్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.డి మహమ్మద్ పాషా కుమారస్వామి రాజారాం లబ్ధిదారులు శిక్షకురాలు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

# పోరాటాలు, ప్రతిఘటనల రంగస్థలం

## సంపాదకీయం...

ముగిసిపోయిన 2024వ సంవత్సరం జాతీయంగానూ అంతర్జాతీయంగానూ అత్యంత కల్లోలితంగా సాగింది. భారత దేశంలోనైతే అయోధ్యలోని కొత్తగా నిర్మించిన అసంపూర్ణ రామాలయంలో ప్రభుత్వ ప్రాయోజిత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంతో ఈ ఏడాది మొదలైంది. హిందూ రాజ్య శకం మొదలైందని బిజెపి నేతలు ఇచ్చిన సంకేతమది. దీన్ని వెంట వెంటనే ప్రతిపక్ష నాయకులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు వివిధ రకాల దాడులు చేశాయి. ఇద్దరు ముఖ్యమంత్రులను అరెస్టు చేశాయి.కీలకమైన 18వ లోక్‌సభ ఎన్నికలకు రంగం సిద్ధం చేయబడింది. బిజెపి, ఆరెస్సెస్‌లు వారి అనుంగు అనుచరులు ఒకవైపు, ఇండియా వేదిక పార్టీలు మరోవైపుగా బరి గీయబడింది. ఫలితాలు బిజెపికి ఎదురుదెబ్బగా మారాయి. 400 సీట్లపైన తెచ్చుకుంటామన్న బిజెపికి మెజార్టీకన్నా తక్కువగా 240 స్థానాలు మాత్రమే వచ్చాయి.మూడోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన రాజకీయ పరిస్థితిని ఇలా క్రోడీకరించవచ్చు: మోడీ సర్కారు హిందూత్వ కార్పొరేట్ ఎజెండాతో ముందుకు పోవాలని గట్టి పట్టుదలతో వుంది. నయా ఉదారవాద విధానాలనే కొనసాగించడం వల్ల ప్రజలపై భారాలు గుమ్మరించ బడుతున్నాయి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేదల బాధావేదనలుప్రతిపక్షం బలోపేతమైన కారణంగా హిందూత్వ నిరంకుశ శక్తులకు మరింత విస్తృతమైన ప్రతిఘటన పెంచేందుకు అవకాశం ఏర్పడింది.

### అవే ప్రమాద పోకడలు

పార్లమెంటులో బిజెపి బలహీన పడిందంటే అర్థం ప్రభుత్వం అధికారం చలాయించడంలో ప్రమాదకర స్వభావం తగ్గిపోతుందని కాదు. ప్రభుత్వ వ్యవస్థలను చేజిక్కించుకోవడం ద్వారా అన్ని రంగాల్లో అంటే విద్యా సామాజిక సాంస్కృతిక రంగాలలో హిందూత్వ భావజాలాన్ని జొప్పించే పని కొనసాగుతున్నది. ప్రజలలో సమాజంలో ముస్లిములపై రెచ్చగొట్టే తరహాలో ముస్లిం వ్యతిరేక ప్రచారంతో చిచ్చు పెట్టి శాశ్వత మత విభజన తీసుకురావాలనే ప్రయత్నం నిరంతరాయంగా సాగిపోతున్నది. సంబాల్, అజ్మీర్ మసీదుల కింద సర్వే చేసి గుళ్లను కనిపెట్టాలనే డిమాండు ఈ వ్యూహంలో భాగమే. ఇదొక ప్రమాదం. వామపక్ష ప్రజాస్వామిక శక్తులు మరింత మహత్తరమైన సంకల్పంతో ఎదుర్కోవాలి. సైద్ధాంతిక పోరాటం సాగించాలి. 2024లో మత శక్తులు కార్పొరేట్ల కూటమి మరింత విస్తరించింది. మోడీ ప్రభుత్వానికి అత్యంత ఇష్టులైన బడా పెట్టుబడిదారులు ఇతోధికంగా సంపదలను పోగేసుకున్నారు. అత్యధిక లాభాలు గుంజారు. వీరిలో అయిదుగురు కార్పొరేట్లు అంబానీ, అదానీ, టాటా, బిర్లా, భారతి మిట్టల్ ద్రవ్యేతర కార్పొరేట్ రంగ ఆస్తులలో అయిదో వంతు స్వంతం చేసుకున్నారు. మోడీ ప్రభుత్వ మూడో దఫా పాలనలో ప్రైవేటీకరణ మరింత దూకుడు పెరిగింది. విద్యుత్ పంపిణీ రంగంలో డిస్కామ్‌లు ప్రైవేటు పరం చేయబడ్డాయి. కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్‌లో లాభాలతో నడిచే ఒక డిస్కమ్‌ను అమ్మి ప్రైవేటు పరం చేయడానికి వ్యతిరేకంగా భారీ పోరాటం నడుస్తున్నది. మరో లాభదాయకమైన ప్రభుత్వ రంగ సంస్థ ఫెర్రో స్క్రాప్ నిగమ్ లిమిటెడ్ కూడా అటూ ఇటుగా వుంది.



### ప్రతిఘటనలు కూడా

ఈ విధానాలు గానీ ప్రజలపై వాటి ప్రభావాలు గానీ ఏ సవాళ్లు లేకుండా నల్లేరు మీద బండిలా నడిచిపోవడం లేదు. శ్రామిక ప్రజల్లో భిన్న తరగతులు ఈ కాలంలో అనేక పోరాటాలు చేశారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకం వంటి స్కీమ్ వర్కర్ల సమ్మెలు, పోరాటాలు వీటిలో చాలా విస్తృతమైనవి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అత్యంత సుదీర్ఘంగా చేస్తున్న పోరాటం కొనసాగుతూనే వుంది. రంగాలవారీగా చూస్తే విద్యుత్, బొగ్గు, తంతి తపాలా, బ్యాంకులు బీమా ఉద్యోగులు సమ్మెలు చేశారు. తమిళనాడులోని కాంచీపురంలో శాంసంగ్ కార్మికులు 37 రోజుల పాటు సాగించిన సమ్మె అత్యంత ప్రముఖమైంది. ఈ బహుళజాతి సంస్థ కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు కోసం జయప్రదంగా పోరాటం నడిపి విజయం సాధించారు.కేంద్ర కార్మిక సంఘాలు (సిటియులు), సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఉమ్మడి కార్యాచరణలు నడిపాయి. మహిళలపై తీవ్రమవుతున్న నేరాలు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయి. లోప భూయిష్టమైన పోటీ పరీక్షలు, ప్రశ్నా పత్రాల లీకేజీలకు వ్యతిరేకంగా కొన్ని రాష్ట్రాలలో యువత పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. ఫీజుల పెంపుదలకూ నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ నూతన సంవత్సరంలో మరిన్ని పోరాటాలు, ప్రతిఘటనా కేంద్రాలు మొదలవుతాయి.

### అన్నిటికన్నా ఘోరం

అంతర్జాతీయంగా చూస్తే 2024 అన్నిటినీ మించి మున్ముందుగా గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సాగించిన జాతి హత్యాకాండ మున్ముందుగా గుర్తుండి పోతుంది. 21వ శతాబ్దంలోనే అతి ఘోరమైన జాతి మేధం అది. 2023 అక్టోబరులో మొదలైన ఈ క్రూర దాడి 2024 పొడుగునా కొనసాగింది. నూతన సంవత్సరం మొదలవుతున్నా ఉపశమన సూచనలు లేవు. పౌరులనే లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు, డ్రోన్లు, మందుగుండు ప్రయోగాలు సాగుతున్నాయి. మరీ ప్రత్యేకించి ఆస్పత్రులను స్కూళ్లను దాడికి లక్ష్యంగా చేసుకుంటున్నారు. గాజాకు ఆహార సరఫరాలను నిలిపేయడంతో ఆకలి మంటలు కూడా జాతి నరమేధానికి ఆయుధంగా మారాయి. ఈ అమెరికా అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఈ దురాక్రమణను ఆపేందుకోసం జోక్యం చేసుకోవడంలో వైఫల్యం ప్రపంచమంతటా నిస్పృహ వ్యక్తమవుతున్నది. అదే సమయంలో ఈ మారణహోమాన్ని తట్టుకుని అసాధారణమైన ధైర్యంతో ప్రతిఘటిస్తున్న పాలస్తీనా ప్రజలపై ప్రశంసలతోపాటు సంఘీభావం కూడా వ్యక్తమవుతున్నది.

### మితవాదం..వామపక్ష ప్రత్యామ్నాయం..

2024లో యూరప్‌లో పచ్చి మితవాద శక్తులు ముందుకొచ్చాయి. మధ్యేవాద సోషల్ డెమోక్రాట్లు నయా ఉదారవాద విధానాలను ఆలింగనం చేసుకున్న మితవాదం వైపు మొగ్గే పరిణామ క్రమానికి ఇది పరాకాష్ట. నికరమైన వామపక్ష శక్తి లేని ఈ దేశాల్లో ప్రతిపక్ష స్థానాన్ని మితవాదులు ఆక్రమిస్తున్నారు.

## పెద్ద కందుకూరు పరిశ్రమలో బాంబు పేలుగా బచ్చన్నపేట వాసి మృతి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



భువనగిరి యాదాద్రి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని ఓ పరిశ్రమలో పేలుడు సంభవించింది. పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ క్లూజివ్ పరిశ్రమలో పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన మార్క కనకయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. మరో ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉంది...దీంతో ఆయన్ను భువనగిరి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపమ్మ సుధీర్ ను సన్మానించిన పలువురు కాంగ్రెస్ నాయకులు:

**నడిగూడెం, అక్షిత న్యూస్ :**

కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన వేపూరి తిరుపమ్మ సుదీర్ ను వేణుగోపాలపురం, తెల్లబెల్లి, ఎక్లాస్ ఖాన్ పేట,నడిగూడెం గ్రామాలకు చెందిన పలువురు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్నేహితులు, గ్రామ పెద్దలు, యువకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీగా పార్టీ కోసం కార్యకర్తల కోసం ప్రజా సమస్యల పైన పోరాటం చేసి అధికారం లేకున్నా పార్టీకి నమ్ముకుని కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారానీకి కష్టపడ్డ కార్యకర్తను పార్టీ గుర్తించి పదవి ఇవ్వడం రావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.రైతుల సమస్యలు పరిష్కరించి ప్రజలకు మరింత సేవ చేసి పార్టీకి గ్రామానికి మండలానికి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అందరికీ అందుబాటులో ఉండే కష్టపడ్డ కార్యకర్త ను గుర్తించి చైర్మన్ పదవిని ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం



ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన

తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు

సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే

ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోడీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



## టెస్ట్‌ల్లో రిషబ్ పంత్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ

### రెండో భారత

### ఆటగాడిగా రికార్డు

**అక్షిత ప్రతినిధి :**

సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతోన్న ఐదో టెస్టులో రిషబ్ పంత్ తుఫాన్ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. సిడ్నీ టెస్ట్‌లో భారత ఆటగాడు చేసిన రెండో ఫాస్టెస్ట్ టెస్ట్ హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. 14వ ఓవర్ తొలి బంతికి విరాట్ కోహ్లీని ఔట్ చేసిన స్కాట్ బోలాండ్.. రెండో బంతిని లెంగ్త్‌లో వేసాడు. పంత్ ఏ మాత్రం ఆలోచించకుండా మిడాన్ మీదుగా సిక్సర్ తరలించాడు. ఈ షాట్‌కు బోలాండ్‌తో పాటు ఆసీస్ ఆటగాళ్లు, కామెంటేటర్లు అవాక్కయ్యారు. 'అద్భుతం.. వాటే ప్లేయర్. ఏ గుండెరా అది'అంటూ కామెంటేటర్లు తమ వ్యాఖ్యానంతో పంత్‌ను ప్రశంసించారు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విరాట్ కోహ్లీ ఔటయ్యాడనే భయం లేకుండా పంత్ దూకుడుగా ఆడటం చూసి అవాక్కవుతున్నారు.వెబ్‌స్టర్ వేసిన 18వ ఓవర్‌లో హ్యాట్రిక్ బౌండరీలు సాధించిన పంత్.. అతని మరుసటి ఓవర్‌లో ఓ భారీ సిక్సర్‌తో బౌండరీ బాదాడు. మిచెల్ స్టార్క్ వేసిన 22వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లు బాదిన పంత్ 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 98 బంతులాడి 40 పరుగులే చేసిన పంత్.. తాజా ఇన్నింగ్స్‌లో మాత్రం మరో లెవెల్‌లో బ్యాటింగ్ చేస్తున్నాడు. పంత్ బ్యాటింగ్ చూస్తుంటే.. తనదైన శైలిలో ఆడుతానని టీమిండియా మేనేజ్‌మెంట్ నుంచి పర్మిషన్ తెచ్చుకున్నట్లు అనిపిస్తోంది. పంత్ కేవలం 29 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. గతంలో 2022లో శ్రీలంకపై 28 బంతుల్లో రిషబ్ పంత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇది ఆస్ట్రేలియాలో విజిటింగ్ బ్యాటర్ చేసిన అత్యంత వేగవంతమైన అర్ధశతకంగా నిలిచింది. ఇంగ్లండ్‌కు చెందిన జాన్ బ్రౌన్ (1895), రాయ్ ఫ్రెడరిక్స్ (1975) లు గతంలో 33 బంతుల్లో ఈ రికార్డును కలిగి ఉన్నారు. వికెట్ కీపర్ కం బ్యాటర్ రిషబ్ పంత్ ఆసీస్ బౌలర్ స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో సిక్సర్‌తో తన ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. ఇదే క్రమంలో వచ్చిన ప్రతీ బంతిపై ప్రతాపం చూపించిన రిషబ్ పంత్.. తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగిపోయాడు.

# రెండో ఇన్నింగ్స్‌లోనూ అదేతీరు..

### చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడని భారత ఆటగాళ్లు

### విధ్వంసకర హాఫ్ సెంచరీ చేసిన రిషభ్ పంత్

### భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 6 వికెట్లకు 141 పరుగులు

### తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 181 ఆలౌట్

### రాణించిన సిరాజ్, ప్రసిధ్ కృష్ణ



ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లోనూ టీమిండియా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి రిషభ్ పంత్(33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) విధ్వంసకర హాఫ్ సెంచరీతో టీమిండియాను ఆదుకున్నాడు. పంత్ మినహా మరే బ్యాటర్ కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 32 ఓవర్లలో 6 వికెట్లకు 141 పరుగులు చేసింది. క్రీజులో రవీంద్ర జడేజా(8 బ్యాటింగ్)తో పాటు వాషింగ్టన్ సుందర్(6 బ్యాటింగ్) ఉన్నారు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్(4/42) నాలుగు వికెట్లతో



భారత పతనాన్ని శాసించగా.. ప్యాట్ కమిన్స్ , బ్యూ వెబెస్టర్ తలో వికెట్ తీసారు. ప్రస్తుతం భారత్ ఆధిక్యం 145 పరుగులకు చేరింది. ఆసీస్ ముందు 250 ప్లస్ టార్గెట్ పెడితే భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తుంది. లేదంటే మరో ఘోర పరాజయం తప్పదు. 4 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు యశస్వి జైస్వాల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లోనే నాలుగు బౌండరీలతో దూకుడు కనబర్చాడు. కేఎల్ రాహుల్ కూడా తనదైన శైలిలో బ్యాటింగ్ చేయడంతో వేగంగా పరుగులు వచ్చాయి. క్రీజులో సెట్ అయిన ఈ జోడీని విడదీసేందుకు కమిన్స్.. స్కాట్ బోలాండ్‌ను రంగంలోకి దింపాడు. అతను అద్భుతమైన బౌలింగ్‌తో వరుస ఓవర్లలో కేఎల్ రాహుల్(13), యశస్వి జైస్వాల్(22)లను క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 42 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(6) మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీకి వెనుదిరిగాడు. కోహ్లీ ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన పంత్.. తొలి బంతినే సిక్సర్‌గా తరలించాడు. ధాటిగా ఆడే క్రమంలో శుభ్‌మన్ గిల్(13) వెబ్‌స్టర్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. గిల్ ఔటైనా.. జడేజా సాయంతో పంత్ చెలరేగాడు. వరుస బౌండరీలతో పాటు భారీ సిక్సర్లతో ఆసీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. పంత్ విధ్వంసకర బ్యాటింగ్‌తో టీమిండియా స్కోర్ బోర్డ్ వేగంగా పరుగెత్తింది. ఈ క్రమంలో స్టార్క్ బౌలింగ్‌లో భారీ సిక్స్ బాదిన పంత్ 29 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కూడా అతను అదే జోరు కనబర్చాడు. ప్రమాదకరంగా మారిన పంత్‌ను ఔట్



చేసేందుకు కమిన్సే రంగంలోకి దిగాడు. ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీతో బోల్తా కొట్టించాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 46 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన నితీష్ కుమార్ రెడ్డి(4) మరోసారి నిరాశపర్చాడు. సుందర్‌తో కలిసి జడేజా మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడాడు. అంతకుముందు 9/1 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 181 పరుగులకు ఆలౌటైంది. బ్యూ వెబ్‌స్టర్(105 బంతుల్లో 5 ఫోర్లతో 57) హాఫ్ సెంచరీతో రాణించగా.. స్టీవ్ స్మిత్(57 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 33) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో మహమ్మద్ సిరాజ్(3/51), ప్రసిధ్ కృష్ణ(3/42)లతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా(2/33), నితీష్ కుమార్ రెడ్డి(2/32) రెండేసి వికెట్లు పడగొట్టారు. గాయంతో బుమ్రా మధ్యలోనే వెనుదిరిగినా.. సిరాజ్, ప్రసిధ్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. అయితే కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా మైదానాన్ని వీడడంతో టీమ్ ఇండియా శిబిరంతో పాటు అభిమానుల్లో ఆందోళన నెలకొంది. బుమ్రా తీవ్రంగా గాయపడ్డాడని, అందుకే అత్యవసరంగా మైదానాన్ని ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించి ఓ పెద్ద అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటివరకు జస్ప్రీత్ బుమ్రా అత్యధిక వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లోని ప్రతి ఇన్నింగ్స్‌లో బుమ్రా తన బౌలింగ్‌తో తనదైన ముద్ర వేశాడు. అలాగే కీలక సమయంలో పరుగులు చేసి టీమిండియా బ్యాటింగ్ కు అండగా నిలిచాడు. అయితే సిడ్నీ టెస్ట్ మ్యాచ్ రెండో రోజు బుమ్రా 10 ఓవర్లు బౌలింగ్ చేసి 1 వికెట్ తీశాడు. అయితే ఆ తర్వాత బాధతో మైదానం వీడాల్సి వచ్చింది. మూడో రోజు బుమ్రా ఆడడంపై ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ అప్డేట్ ఇచ్చాడు. బుమ్రా వెన్ను సమస్యతో బాధపడుతున్నాడని, వైద్య బృందం అతనిని పరిశీలిస్తోందన్నాడు. ఇదిలా ఉంటే బుమ్రా మూడో రోజు ఆడతాడా లేదా? క్రికెట్ అభిమానులకు ఇదే ప్రశ్న. అయితే దీనికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు. మూడో రోజు ఉదయమే దీనికి సంబంధించి నిర్ణయం తీసుకుంటామని టీమిండియా మేనేజ్‌మెంట్ తెలిపింది. కాగా బీజీటీ సిరీస్‌లో టీమిండియా 1–2తో వెనుకంజలో ఉంది. అందువల్ల సిరీస్ సమం కావాలంటే టీమ్‌ఇండియా ఐదో మ్యాచ్‌లో గెలవడం తప్పనిసరి. అందుకే అందరి దృష్టి బుమ్రాపైనే ఉంది.

# ఐఐటీహెచ్‌తో జట్టుకట్టిన సింగరేణి

## గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణ: భట్టి



**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీలో శుక్రవారం ఇండియా–ఆస్ట్రేలియా క్రిటికల్ మినరల్స్ హబ్ రెండురోజుల సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఖనిజ అన్వేషణ, టెక్నాలజీ బదలాయింపులపై సింగరేణి, ఐఐటీ హైదరాబాద్(ఐఐటీ–హెచ్) మధ్య అధికారిక ఒప్పంద కూడా జరిగింది. ఇందుకు సంబంధించి భట్టి విక్రమార్క సమక్షంలో ఐఐటీహెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి, సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం భట్టి మాట్లాడుతూ.. 2030 నాటికి తెలంగాణలో 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. క్లిష్టమైన ఖనిజాల వెలికితీత కోసం ఇండియా–ఆస్ట్రేలియా కలిసి పనిచేయనుండటం సంతోషంగా ఉన్నదని, రెండు దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు ఖనిజాల వెలికితీతకు స్థిరమైన మైనింగ్ పద్ధతులను కొనుగోనాలని ఆయన సూచించారు. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా ఖనిజాల వెలికితీతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## 40,000 కోట్ల ఐపీవో!

### ఈ ఏడాది ద్వితీయార్ధంలో జియో పబ్లిక్ ఇష్యూకు వచ్చే అవకాశం సంస్థ

### విలువ రూ.10 లక్షల కోట్లపైనే

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూ రాబోతున్నది. ముకేశ్ అంబానీ సారథ్యంలోని దేశీయ టెలికం రంగ దిగ్గజం రిలయన్స్ జియో.. ఏకంగా రూ.35,000–40,000 కోట్ల ఐపీవోకు వస్తున్నట్టు తెలుస్తున్నది. అధినేత అంబానీ ఈ ప్రక్రియకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. దీంతో ఇప్పటిదాకా హ్యుందాయ్ పేరిట ఉన్న భారీ ఐపీవో (రూ.27,870 కోట్లు) రికార్డు త్వరలోనే కనుమరుగైనట్టే. గత ఏడాది అక్టోబర్‌లో వచ్చిన హ్యుందాయ్ పబ్లిక్ ఇష్యూనే ప్రస్తుతం దేశంలో వచ్చిన ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్లలో అతిపెద్దదిగా ఉన్నది.

#### ద్వితీయార్ధంలో..

ఈ ఏడాది జూలై–డిసెంబర్‌లో జియో ఐపీవో రావచ్చున్న అంచనాలున్నాయి. ఇక సంస్థ విలువ రూ.10 లక్షల కోట్లపైనే (120 బిలియన్ డాలర్లు) ఉంటుందని లెక్కిస్తున్నారు. అమ్మకానికి ప్రస్తుత షేర్లు, కొత్త షేర్లు రెండూ పెట్టవచ్చని సమాచారం. ప్రధాన ఇన్వెస్టర్ల కోసం ఇప్పటికే ప్రీ–ఐపీవో ప్లేస్‌మెంట్ కోసం చర్చలు కూడా మొదలయ్యాయి. కాగా, నిరుడు జూలైలో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ జెఫ్రీస్.. ఈ ఏడాది 112 బిలియన్ డాలర్ల విలువతో రిలయన్స్ జియో ఐపీవో వస్తుందని చెప్పిన సంగతి విదితమే. ఇదిలావుంటే గడిచిన పదేండ్లలో తొలిసారి గత ఏడాది రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) షేర్లు మదుపరులకు నష్టాలను మిగిల్చాయి. 2024లో ఆర్ఐఎల్ షేర్ విలువ దాదాపు 6 శాతం పడిపోయింది. అయినప్పటికీ జియో ఐపీవోకు ముకేశ్ అంబానీ సిద్ధమవుతుండటం ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది.

#### చార్జీల దెబ్బ

గత ఏడాది జూలైలో టెలికం సంస్థలు మొబైల్ టారీఫ్ చార్జీలను పెంచాయి. అయితే ఈ నిర్ణయం జియోసహా మిగతా అన్ని సంస్థలనూ దెబ్బతీసింది. జూలై నుంచి అక్టోబర్ వరకు జియో కస్టమర్లు సుమారు 1.65 కోట్లు తగ్గిపోయారు. అయినప్పటికీ దేశీయంగా జియో కస్టమర్లే ఇప్పటికీ ఎక్కువ. వినియోగదారులపరంగా జియో మార్కెట్ వాటా 40 శాతంగా ఉన్నది. ఈ నేపథ్యంలో పోయిన కస్టమర్లను తిరిగి ఆకట్టుకునేందుకు మార్కెట్‌లో ధరల యుద్ధం చోటుచేసుకోవచ్చని, ఇది ఏఆర్‌పీయూ (ఒక్కో యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం)ను ప్రభావితం చేయవచ్చని ఇండస్ట్రీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## స్టాక్ మార్కెట్లలో అదరగొట్టిన డీమార్ట్.

### 11 శాతం లాభంతో ముగిసిన షేర్..!



**అక్షిత ప్రతినిధి :**

డీ–మార్ట్ పేరుతో రిటైల్ చైన్ నెట్‌వర్క్ నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్ మార్కెట్స్ శుక్రవారం స్టాక్ మార్కెట్లలో అదరగొట్టింది. 2024 డిసెంబర్ నెలతో ముగిసిన త్రైమాసికంలో స్టాండలోన్ ఆదాయం 17.5 శాతం సాధించినట్లు రిపోర్ట్ చేయడంతో డీ–మార్ట్ షేర్ 11 శాతానికి పైగా పెరిగింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో డీ–మార్ట్ షేర్ రూ.4,023.25ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్ లో 15.12 శాతం వృద్ధితో రూ.4,165 వరకూ దూసుకెళ్లింది. మరోవైపు ఎన్ఎస్ఈలోనూ 11 శాతం లబ్ధి పొంది రూ.4,011.90 వద్ద ముగిసింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో 15.36శాతం పుంజుకుని రూ.4,165.90 వరకూ దూసుకెళ్లింది. బీఎస్ఈలో డీ–మార్ట్ షేర్లు 6.82 లక్షల షేర్లు, ఎన్ఎస్ఈలో 92.84 లక్షల షేర్లు ట్రేడయ్యాయి. 2024 డిసెంబర్ నెలాఖరుతో ముగిసిన త్రైమాసికంలో డీ–మార్ట్ 17.5 శాతం వృద్ధితో రూ.15,565.23 కోట్ల స్టాండలోన్ రెవెన్యూ సంపాదించింది. ఏడాది క్రితం 2023 డిసెంబర్ త్రైమాసికంలో రూ.13,247.33 కోట్ల ఆదాయం సముపార్జించింది. దేశవ్యాప్తంగా 387 డీ–మార్ట్ షేర్లు ఉన్నాయని అవెన్యూ సూపర్ మార్ట్స్ శుక్రవారం బీఎస్ఈ ఫైలింగ్‌లో తెలిపింది. డీ–మార్ట్‌లో బేసిక్, గృహ వినియోగ వస్తువులు, పర్సనల్ కేర్ వస్తువులు విక్రయిస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ–ఎన్సీఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో డీ–మార్ట్ స్టోర్లు విస్తరించి ఉన్నాయి. దీనికి రాధాకిషన్ దమానీ కుటుంబం ప్రమోటర్‌గా ఉంది.

# రిజర్వాయర్లు నింపండి రైతన్నలను కాపాడండి

**చేర్యాల జనవరి 4 అక్షిత ప్రతినిధి:**





రిజర్వాయర్లు నింపి రైతన్నలను కాపాడాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని రేణుక గార్డెన్ లో సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని చేర్యాల కొమురవెల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్ బాగుచేసి పేదలకు వైద్యం అందించాలని అసెంబ్లీలో స్పీకర్ ద్వారా మంత్రులకు విజ్ఞప్తి చేశానని, అలాగే రిజర్వాయర్లను నింపి సాగునీరు అందించి రైతన్నలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. మొత్తం ఈరోజు చేర్యాల టౌన్, చేర్యాల, కొమురవెల్లి, మద్దూర్, దూల్మిట మండ లాలకు సంబంధిం చిన మొత్తం 97మందికి 23,08, 000 విలువైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశానన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో ఏ ఒక్కరోజు ఆలస్యం కాకుండా ప్రభుత్వం ద్వారా అందిస్తానన్నారు. ప్రజా సమస్యలు ఏమున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, ప్రజలకు ఇలానే సేవలు కొనసాగిస్తానని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పార్టీలకు అతీతంగా పైసా ఖర్చు లేకుండా వ్యక్తిగతంగా వైద్యం విషయంలో నీలిమ హాస్పిటల్ ద్వారా వందలాది మందికి సేవలంది స్తున్నా..ఇలానే ఈ సేవ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ చేర్యాల మండల పార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, మాజీ ఎంపీపీ ఉల్లం పల్లి కరుణాకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు ఎం బాల నరసయ్య, ఒకలాభరణం, జింకల పర్వతాలు, శివ గారి అంజయ్య, పచ్చిమట్ల సిద్ధిరాములు , తాడెం రజిత, పచ్చిమట్ల మానస, శనిగరం లక్ష్మణ్, కోతి దాసు, తాంద్ర సాగర్ మరియు తాజా మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కి ఘనంగా జన్మదిన వేడుకలు...



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిది లో ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ%శీ%బిపూర్ రాజు జన్మదినం సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ 9వ వర్డ్ కౌన్సిలర్ బండారి మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గండిమైసమ్మ లో ని ప్రేమఅంజలి కాన్వెంట్ అండ్ చిల్డ్రన్స్ ట్రస్ట్ లోని అనాధ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ లంచ్, డిన్నర్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో యువ నాయకులు శ్రీకాంత్ యాదవ్ సాయిబాబా కాలనీ అధ్యక్షులు హరి ప్రసాద్ రాజు అభి యాదవ్ శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో 50వేల ఆస్తి నష్టం

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండలంలోని నేమిళ్ల గూడెం గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్ ఇంట్లో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం సాయంత్రం అకస్మాత్తుగా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ అయ్యి ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్ నిత్యవసర సరుకులు బియ్యం వట్టి మిరపకాయలు పలు సామాన్లు కాలిపోయినట్లు పేర్కొన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో 50,000 రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబీకులు తెలిపారు. అదృష్టం కొద్దీ ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవ డంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.

# ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో ఇరవై బెంచీలు విరాళం

**జాతీయ మిర్చి టాస్క్ పోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివారెడ్డి .**

**మంగపేట ,అక్షిత న్యూస్ :**

ములుగు జిల్లా మంగపేట మండలం అక్కినపల్లి మల్లారం గ్రామంలో విద్యార్థి విద్యార్థులు కు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఎదగాలని అధిరోహించాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తాను చదువుకున్న పాఠశాలకు అందజేశాడు అకినేపల్లి మల్లారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల విద్యాభ్యాసన సౌకర్యం కోసం యాభై వేల విలువైన ఇరువై బెంచ్ లను పాఠశాల విద్యార్థులకు విరాళంగా అందజేశారు ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ సందర్భంగా తాను విద్యను అభ్యసించిన పాఠశాల పేద విద్యార్థుల సౌకర్యార్థం బెంచిలను బహుకరించటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పుట్టి పెరిగిన ఊరు కోసం పాటుపడాలన్నారు పాఠశాల అభివృద్ధిలో తన భాగస్వామ్యం ఎప్పుడూ ఉంటుందని అంతేకాకుండా యాన్మార్ సంస్థ సహకారంతో పాఠశాలలో త్వరలో రక్షిత మంచినీటి వాటర్ ఆర్వో ప్లాంట్ ని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు సాంబశివరెడ్డి ప్రకటించారు ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన సాంబశివరెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోదెబోయిన నరసింహారావు, ఉపాధ్యాయులు సరోజ రామ్ సింగ్ ,దుర్గాప్రసాద్ ,ప్రవీణ్ కుమార్ ,పఠాన్ అస్మా బేగం విద్యార్థుల పాల్గొన్నారు.



# కార్పొరేషన్ కొల్లగొట్టే విధంగా కౌన్సిల్ తీర్మానాలు..


## ఐదు సంవత్సరాలుగా 5 బడ్జెట్లో ప్రవేశపెట్టిన ప్రజల అవసరాలకు కనీస స్థాయిలో తీర్చలేకపోవడం..?

## అవినీతి అక్రమం నిర్మాణాలను పెంచి పోషించారు. నిజాంపేట్ కార్పొరేషన్..

## అవినీతిని అక్రమాలను అతి త్వరలోనే ప్రజల ముందు పూర్తి ఆధారం తో పెట్టడమే..బిజెపి నాయకులు ఆకుల సతీష్...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**





కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోనినిజాంపేట్ కార్పొరేషన్ గత ఐదు సంవత్సరాలుగా 33 కోట్ల అప్పుతో ప్రారంభమై మున్సిపల్ కమిషనర్ గా ఐఏఎస్ అధికారి గోపి ఉన్నప్పుడు మిగులు బడ్జెట్ కార్పొరేషన్ గా అవతరించడం, కార్పొరేషన్ లో మేయర్ భర్త మరియు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద కార్పొరేషన్ ని కమిషన్ల అడ్డాగా మలుచుకొని కార్పొరేషన్ దివాలా తీయడమే కాకుండా ప్రస్తుతానికి 20 కోట్ల పైచిలుకు అప్పుల్లో ఉండడం బాధాకరం. చివరికి కార్పొరేషన్ సంబంధించిన చివరి కౌన్సిల్ మీటింగ్ శనివారం. జరగడం అ కౌన్సిల్ నందు 52 తీర్మానాలు ఆరు అనుబంధ తీర్మానాలు చేయడం జరిగింది. కార్పొరేషన్ చివరి కౌన్సిల్ మీటింగ్ అన్న ప్రజా మౌలిక వసతులు మరియు నిధుల సరైన వినియోగం పై ఎలాంటి శ్రద్ధ పెట్టకుండా వీలైనంతవరకి అప్పుడు తీసుకొచ్చి కార్పొరేషన్ లో కమిషన్ల కాంట్రాక్ట్ వర్కర్లకు చెల్లించడం మరియు అవసరం లేకుండా కొనుగోలు కోసం కోట్లాది రూపాయలు తీర్మానం చేయడం మరియు అంతేకాకుండా కార్పోరేషన్లకి తెల్ల ఏనుగు లాగా ఇంజనీరింగ్ ఎస్సీ డి అవసరం లేకుండా లక్షలాది రూపాయలు మరియు ప్రభుత్వ యు ఎల్ సి భూమి ప్రైవేట్ వ్యక్తులకు లీజు ఇవ్వడం మరియు ఉన్నికృష్ణ పార్క్ గోడ కూల్చివేత మరియు అవసరం లేకున్నా నూతన వాహనాల కొనుగోలు వంటి ప్రజా వ్యతిరేక తీర్మానాలు వల్ల భవిష్యత్తులో ప్రజల మౌలిక వసతులకు నిధులు అన్నది కొరత సృష్టించడమే కాకుండా ప్రజాప్రతినిధులు కమిషన్ రూపంలో దోచుకోవడానికి అర్థమవుతుంది. కార్పొరేషన్ మొదలైనప్పుడే 33 కోట్ల అప్పులతో ప్రారంభమై కార్పొరేషన్ పదవీకాలం పూర్తి చేసుకునే నాటికి 33 కోట్ల పైచిలుకు అప్పులతో ఇవ్వడం దాదాపు 500 కోట్లు గత ఐదు సంవత్సరాలుగా 5 బడ్జెట్లో ప్రవేశపెట్టిన ప్రజల అవసరాలకు కనీస స్థాయిలో తీర్చలేకపోవడం కాకుండా అవినీతి అక్రమం నిర్మాణాలను పెంచి పోషించారు. నిజాంపేట్ కార్పొరేషన్ కి రిజిస్ట్రేషన్ చార్జెస్ కింద 169 కోట్లు శాంక్షన్ అవ్వడం జరిగింది ఆనందం కానీ కనీసం ఈ నిధులునైనా అవినీతి రహితంగా ప్రజా అవసరాలకు వినియోగించే కమిషన్లకు వీల్లేని విధంగా మౌలిక వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మరియు గత ఐదు సంవత్సరాల్లో ఐదు బడ్జెట్లలో జరిగిన అవినీతిని అక్రమాలను అతి త్వరలోనే ప్రజల ముందు పూర్తి ఆధారంతో పెట్టడమే కాకుండా విజిలెన్స్ కు ఫిర్యాదు చేసి దోషులపై చర్యలు తీసుకున్న విధంగా మా వంతు ప్రయత్నం చేస్తామని ఆకుల సతీష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్ కుమార్, మాధవరావ పాల్గొన్నారు..

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గాడి పెల్లి సారయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ గురై హనుమకొండ రోహిణి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా మానవత్వంతో చెల్లించిపోయి వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు, గాడి పెల్లి రాములు, గాడి పెల్లి యాకయ్య, చిర్ర దర్గయ్య, గాడి పెల్లి ఆనంద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న అన్ని ఎన్నికల్లో బిజెపి జెండా ఎగుర వేస్తాం

## గోదావరి అంజిరెడ్డి..

## కృష్ణ మూర్తి చారి ఆధ్వర్యంలో బిజెపి లో చేరికలు

**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**



రానున్న అన్ని ఎన్నికల్లో బిజెపి జెండా ఎగుర వేస్తామని సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శనివారం రోజు పఠాన్ చెరు నియోజకవర్గం లో గల 111 భారతి నగర్ డివిజన్ లోని హెచ్ ఐ జీ కాలనీ లో సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణ మూర్తి చారి ఆధ్వర్యంలో పలువురు బిజెపి పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమానికి గోదావరి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ లో చేరిన వారికీ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు దేశం నెంబర్ వన్ గా నిలవడానికి ప్రతీ ఒక్కరి పాత్ర ఉందని, దేశం మొత్తం ఏకమై నరేంద్ర మోడీ ని ముచ్చటగా మూడో సారి ప్రధాన మంత్రి ని చేశారని అన్నారు. గతం లో 10 మంది లేని నియోజకవర్గం నేడు ఈ స్థాయికి రావడానికి కృషి చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆ రోజు నాయకులు కష్ట పడ్డవారు ఈరోజు పెద్ద స్థానం లో ఉన్నారని, వారే మనకు ఆదర్శమని, అదే బాటలో మనం కూడా నడవాలని కోరారు. గతం లో మేము ఓడి నప్పటికీ మమ్మల్ని ఎవరు పట్టించుకోరని ఎంపీ గా రఘునందన్ రావు గెలిచాక అన్ని పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కాలనిలో ఇప్పుడు రోడ్డు వేయడం జరిగిందని, దీనికి చాలా మంది అడ్డుపడ్డారు. కానీ ఎవ్వరు అడ్డొచ్చినా అభివృద్ధిని ఆపలేరని తెలిపారు. వచ్చే నెలలో లింగంపల్లి పై ఓవర్ బ్రిడ్జి ని ప్రారంభించనున్నట్లు, త్వరలోనే మెట్రో కూడా రాబోతుందని తెలిపారు. ఎంపీ గెలినప్పుడు రఘునందన్ రావు ఎంపీ అంటే మెట్రో పక్కా అని అన్నారని తెలిపారు. మెట్రో ట్రైన్ ను పఠాన్ చెరు వరకు మంజూరు అయిందని, త్వరలోనే సంగారెడ్డి వరకు పొడిగిస్తామన్నారు. రాష్ట్ర%శీ% లో రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా బీజేపీ పాగా వేయడం పక్కా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. డివిజన్ లో పార్టీ మరింత బలపడి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఎంతోమంది సీనియర్లు ఓపికగా ఉన్నారని, వాళ్లందరికీ తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు..కృష్ణ మూర్తి చారి మాట్లాడుతు కొన్ని కారణాల వల్ల ఇతర పార్టీ కి పని చేయాల్సి వచ్చింది. ఇప్పుడు ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ, తప్పుదోవా పట్టిస్తున్నారని, కొన్ని పార్టీ ల్లో మాటలతో మభ్య పెట్టారని తెలిపారు. కష్టపడి పనిచేసే పార్టీ బిజెపి పార్టీ అని తెలిపారు. కొందరి మాయ మాటలు నమ్మవద్దు. బిజెపి అంటే ఇంటి పార్టీ లా భావించి పని చేస్తున్నారని, దేశం కోసం, జాతి కోసం పని చేస్తాం, ఒకే తాటిపై నిలబడి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుందన రజని, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిల్లా రవి, 112 డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ గౌడ్, 111 డివిజన్ అధ్యక్షులు నందా రెడ్డి, వీరప్రతాప్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ లో చేరిన వారు శ్రీనివాస్ యాదవ్, ఓబీసీ మోర్చా నాయకులు బండి యాదగిరి, సునంద, అనిత, రాజేందర్ చారి, సాయి వెంకట హర్ష, సుజాత, చారి, శ్రీనివాస్, మధు, సత్యనారాయణ, సుమిత్ర, ఉమా దేవి, కళ్యాణి, జ్యోతి, స్వప్న, గోపాల్, శశి, నర్సింహా చారి, సునీల్, చారి, మల్లారెడ్డి, పవన్, సునీల్, ప్రణీత్ లు పార్టీ లో చేరారు.

# ఎమ్మెల్సీ కి ఘనంగా జన్మదిన వేడుకలు...



మేడ్చల్, అక్షిత బ్యూరో : దుండిగల్ పురపాలక పరిది లో ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ%శీ%బిపూర్ రాజు జన్మదినం సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ 9వ వర్డ్ కౌన్సిలర్ బండారి మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గండిమైసమ్మ లో ని ప్రేమఅంజలి కాన్వెంట్ అండ్ చిల్డ్రన్స్ ట్రస్ట్ లోని అనాధ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ లంచ్, డిన్నర్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో యువ నాయకులు శ్రీకాంత్ యాదవ్ సాయిబాబా కాలనీ అధ్యక్షులు హరి ప్రసాద్ రాజు అభి యాదవ్ శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..



# మైథలాజికల్ పాయింట్‌తో 'బార్బరిక్'

దర్శకుడు మారుతి సమర్పకుడిగా మోహన్ శ్రీవత్స దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'బార్బరిక్'. సత్యరాజ్, వశిష్ట ఎన్ సింహ, సాంచి రాయ్, ఉదయభాను ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ పతాకంపై విజయ్‌పాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్నారు. శుక్రవారం టీజర్‌ను విడుదల చేశారు. 'స్వీయ నాశనానికి మూడు ద్వారాలున్నాయి. ఇది నువ్వో నేనో చేసే పనికాదు. దిమాక్ ఉన్నోడే చేయాలి. ఒకడు తాచుపాము తోకని తొక్కాడు. వాడ్ని పాము కాటేయబోతోంది. మరి తొక్కించిన వాడి సంగతేంటి? అనే డైలాగ్‌తో టీజర్ ఆసక్తికరంగా సాగింది. మారుతి మాట్లాడుతూ 'మైథాలజికల్ పాత్ర నేటి ప్రపంచంలోకి వస్తే ఎలా ఉంటుందో అనే అంశం ప్రధానంగా ఈ సినిమాను తెరకెక్కించారు. సరికొత్త పాయింట్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది' అన్నారు. ఈ సినిమా టైటిల్, గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందని, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కించామని దర్శకుడు తెలిపారు. తన కెరీర్‌లో ఇదొక వైవిధ్యమైన చిత్రమని సత్యరాజ్ పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఇన్ఫ్యూషన్ బ్యాండ్ సంగీతాన్నందిస్తున్నది.



# న్యూఇయర్ లో తన అందాలతో కనువిందు చేస్తున్న ఆషిక రంగనాథ్

# సంక్రాంతి కలిసొచ్చింది.. ఆ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్: మీనాక్షి చౌదరి



'పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది.

# జానర్ అడక్కండి.. మాక్కూడా తెలియదు..

విశ్వదేవ్ రాచకొండ, బిందుమాధవి ప్రధాన పాత్రధారులుగా ఓ చిత్రం తెరకెక్కుతున్నది. స్పిరిట్ మీడియా, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శశాంక్ శ్రీవాస్తవయ దర్శకుడు. రానా దగ్గుబాటి సమర్పణలో రూపొందుతోన్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. విశ్వదేవ్ రాచకొండ, బిందుమాధవి ఈ లుక్‌లో అల్ట్రా మోడరన్‌గా ఆకట్టుకున్నారు. పోస్టర్‌పై 'జానర్ అడగొద్దు.. మాక్కూడా తెలీదు' అనే క్యాప్షన్ కథపై ఆసక్తిని పెంచుతున్నది. వైవిధ్యమైన కథ,





# హృతిక్ సినిమాలో ఎన్టీఆర్‌తో ఎన్టీఆర్ వార్?

ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో 'వార్ 2' చేస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి ఆయన నటిస్తున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై బీటౌన్‌లో ఆసక్తికరమైన ఓ వార్త చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. ఈ సినిమాలో తారక్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. ఎన్టీఆర్ రెండు పాత్రలూ ఒకదానితో ఒకటి పోరాడతాయని తెలుస్తున్నది. ఈ కథలో ఇదే హైలైట్ అని సమాచారం. కథ రీత్యా ఇందులో హృతిక్ కంటే ఎన్టీఆర్‌కే ఎక్కువ ప్రాధానత్య ఉంటుందని బాలీవుడ్ కోడై కూస్తున్నది. అయితే.. బాలీవుడ్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాలో తమ హీరోని తక్కువ చేసుకోవడం జరిగే పనికాదని, అలాగని తెలుగు రాష్ట్రాల్లో తారక్ వల్ల వచ్చే భారీ బిజినెస్‌ని కూడా తక్కువ అంచనా వేయకూడదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఈ ఏడాది ఆగస్ట్ 14 దాకా ఆగాల్సిందే.

# త్రివిక్రమ్ తర్వాత ఆ దర్శకుడితో అల్లు అర్జున్ మూవీ

'పుష్ప-2'తో బాక్సాఫీస్ రికార్డులన్నింటినీ చెడుగుడు ఆడేశాడు బన్నీ. త్రివిక్రమ్‌తో చేయబోయే ఆయన నెక్ట్స్ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఈ ఏడాది మిడిల్‌లో ఈ సినిమా మొదలు కానున్నదని చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ప్రకటించారు. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత మరో సినిమాను కూడా ఓకే చేసే పనిలో ఉన్నారు అల్లు అర్జున్. ఇటీవలే దర్శకుడు కొరటాల శివ.. బన్నీని కలిసి ఓ కథ వినిపించారని విశ్వసనీయ సమాచారం. త్రివిక్రమ్‌తో చేయబోయే సినిమా వచ్చే ఏడాది చివర్లో విడుదల అంటున్నారు. ఇక కొరటాలకు 'దేవర-2' ఉండనే ఉంది. ఈ రెండు సినిమాలు పూర్తవ్వగానే ఈ నయా ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని సమాచారం. మరి బన్నీ కోసం కొరటాల ఎలాంటి కథను తయారు చేశారో, ఈ సినిమా నిర్మించేదెవరో.. తదితర విషయాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



# సినిమా టిక్కెట్ ధరలు పెంచక తప్పదు

సినిమా పరిశ్రమ ఖర్చులు పెరుగుతున్నాయి

పెంచడం వల్ల జీఎస్టీతో ప్రభుత్వానికి ఆదాయం

సినిమారంగానికి రాజకీయం పులమడం సరికాదు

సమస్యలపై చర్చకు హీరోలు రావాల్సిన పనిలేదు

గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డిప్యూటి సిఎం పవన్

రాజమహేంద్రవరం,

సినిమా టికెట్ ధరలను ప్రభుత్వం ఊరికే పెంచడం లేదని.. దాని వల్ల జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అలాగే సినిమా రంగానికి రాజకీయరంగు పులమవద్దని కోరారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్' విడుదల సందర్భంగా రాజమహేంద్రవరంలో 'మెగాపవర్ ఈవెంట్'ను చిత్ర బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవన్‌కల్యాణ్ పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా టికెట్ ధరల పెంపు విషయంలో నెగెటివ్ ప్రచారం జరుగుతోందని అన్నారు. 'టికెట్ ధరల పెంపు అనేది డిమాండ్ అండ్ సప్లయ్ ఆధారంగా ఉంటుంది. దర్శకుడు శంకర్ తీసిన 'జెంటిల్‌మెన్' మూవీని అప్పట్లో నేను బ్లాక్‌లో టికెట్ కొని చూశాను. అలా టికెట్ కొనడం వల్ల ఆ డబ్బు వేరేవాళ్లకు వెళ్తుంది. ప్రభుత్వం టికెట్ ధరలు పెంచడం వల్ల జీఎస్టీ రూపంలో ఆదాయం వస్తుంది. నా సినిమాలకు టికెట్ ధరలు పెంచలేదు. గత ప్రభుత్వం 'భీమ్లానాయక్' టికెట్ ధరలు పెంచకపోగా, తగ్గించింది.



కూటమి ప్రభుత్వానికి సినీ నటులు అందరూ మద్దతు తెలపలేదు. అయినా కూడా మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. సినీ పరిశ్రమకు రాజకీయ రంగు పులమడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని డిప్యూటి సిఎం అన్నారు. 'టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అని కాదు. భారతీయ చిత్ర పరిశ్రమ అనేదే మన నినాదం కావాలన్నారు. హాలీవుడ్ పద్ధతులు పాటించకపోయినా 'వుడ్' మాత్రం తీసుకున్నాం. మన జాతి ప్రాముఖ్యతను సినిమాల ద్వారా ప్రపంచానికి చూపించాలి. చిత్ర పరిశ్రమలో క్రమశిక్షణ రావాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడాలంటే సినిమాలు తీసే వాళ్లే మాట్లాడాలి. సినిమాలు తీసే వాళ్లతోనే మేం మాట్లాడుతాం. సినిమా టికెట్ ధరల విషయంలో హీరోలతో పనేంటి నిర్మాతలు రావాలి. లేదా ట్రేడ్ యూనియన్ బాడీలు రావాలి. హీరోలు వచ్చి నమస్కారాలు పెట్టాలనేంత కిందిస్థాయి వ్యక్తులం కాదు. ఎన్టీఆర్ పాటించిన ఔన్నత్యాన్ని మేం కొనసాగిస్తున్నాం. ఆయన రాజకీయాలతో సంబంధం లేకుండా తోటి నటులను గౌరవించేవారు. సినీ పరిశ్రమపై మా కూటమి ప్రభుత్వానికి గౌరవం ఉంది. సీఎం చంద్రబాబు తెలుగు సినీ పరిశ్రమను ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉన్నారు. నిజ జీవితంలో జరగని సంఘటనలు సినిమా ప్రపంచంలో స్ఫూర్తినిస్తాయి. సినిమా మంచి, చెడు రెండింటినీ చూపిస్తుంది. ఏది తీసుకోవాలో ప్రేక్షకుల ఇష్టం. కేవలం డబ్బులు సంపాదించడం కాదు.. విలువలు నేర్పించాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ సమాజాన్ని ఆలోచింపజేసే బాధ్యతతో సినిమాలు తీయాలని సూచించారు. 'ఆంధ్రప్రదేశ్‌లో బలమైన యువత ఉంది. తెలంగాణ ఫిల్మ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అయిన దిల్‌రాజుగారికి ఈ సందర్భంగా ఒక సూచన చేస్తున్నా. ఆంధ్రప్రదేశ్‌ను చిన్నచూపు చూడకండి. తెలుగు చిత్ర పరిశ్రమ అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతంగా ఉండాలి. ఇక్కడ యువతలో ఉన్న శక్తిని వినియోగించుకోండి. రాష్ట్రంలో పలు చోట్ల స్టంట్ స్కూల్స్ పెట్టండి. సినీ పరిశ్రమలో ఉన్న నిపుణులతో యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంచండి. దర్శకులు రాజమౌళి, త్రివిక్రమ్‌లాంటి వ్యక్తులను తీసుకొచ్చి స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లే తదితర విషయాలపై క్లాస్‌లు తీసుకోమని చెప్పండి. కీరవాణి, తమన్‌లాంటి వాళ్ల ద్వారా సంగీతంపై అవగాహన పెంచండి. స్టూడియోలు పెట్టండి. 24 క్రాఫ్ట్‌లకు సంబంధించిన విషయాలు నేర్పండి. ప్రొడక్షన్ డిజైన్‌కు సంబంధించిన స్కూల్స్ పెట్టండి. నేను టీవీని కూడా ఎప్పుడూ చిన్న చూపులేదు. ఏపీలో పర్యాటకాభివృద్ధికి సహకారం అందించండి' అని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా తాను ఎంత పెద్ద స్టార్ హీరో అయినా, పొలిటీషియన్ అయినా ఎక్కడినుంచి వచ్చాననే మూలాలు ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించేలా విత్తన చట్టసవరణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాగా తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని



పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు.

# వ్యవసాయ భూములకే రైతుభరోసా

2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం

భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం

వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ

జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహాయించారు. రాళ్లు,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ాముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ. 12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ. 12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుదీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ. 12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ. 12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

# కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి

చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం

ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది

సిఎం చేతకాని తనం బయపడుతోంది

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు




హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మీ ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశం

నేవీ విన్యాసాల కార్యక్రమంలో చంద్రబాబు

విశాఖపట్నం, అక్షిత ప్రతినిధి :

ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖ సాగరతీరంలో నిర్వహించిన నేవీ డే ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తూర్పు నావికాదళం విశాఖలో ఉండటం అదృష్టంగా భావించాలన్నారు. విశాఖ ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధాని అన్న సీఎం.. నాలెడ్జ్ హబ్, టూరిజం హబ్‌గా వర్ధిల్లనుందని చెప్పారు. ప్రధాని మోదీ త్వరలోనే రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తారని, త్వరలోనే మెట్రో రైలు కూడా రాబోతోందని తెలిపారు. అద్భుత విన్యాసాలు చేసిన నావికాదళ సిబ్బందికి అభినందనలు తెలిపారు. హుద్ హుద్ తుపాను సమయంలో నేవీ సాయం మరువలేనిదని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఒక్కసారిగా సముద్రతీరంలో యుద్ధ ట్యాంకులు ప్రత్యక్షమయ్యాయి.. అటు గాల్లో చూస్తే రివ్వున దూసుకెళ్తున్న ÷టైర్ జెట్స్. నీటి అడుగు నుంచి దూసుకొస్తున్న జలాంతర్గాములు. ఇదంతా జరిగింది మరెక్కడో కాదు.. మన విశాఖపట్నంలోనే. నేవీ డే ఉత్సవాల్లో భాగంగా ఇదంతా చోటుచేసుకుంది. నేవీ డే సందర్భంగా విన్యాసాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకుముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ కూడా హాజరు అయ్యారు. పాకిస్థాన్‌పై విజయానికి గుర్తుగా నేవీ నిర్వహిస్తున్న ఉత్సవాల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ప్రతి ఏడాది ఆనవాయితీ ప్రకారం జనవరి 4వ తేదీన ఈ వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఈవెంట్‌కు అటెండ్ అయిన ముఖ్యమంత్రి.. నేవీ సెయిలర్ల విన్యాసాలను ఎంజాయ్ చేస్తూ కనిపించారు. ఉగ్రవాదులను తుదముట్టించడం, ప్రత్యర్థి దాడులను తిప్పికొట్టడం, భూమి.. నీరుతో పాటు గాల్లో అటాక్స్‌ను తట్టుకునే తీరు.. ఇలా ఈ వేడుకల్లో నేవీ సెయిలర్లు, పైలట్లు అనేక విన్యాసాలు చేశారు. వీటిని శ్రద్ధగా, ఆసక్తిగా తిలకిస్తూ చంద్రబాబు కనిపించారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## సనా ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ బీ ప్లస్ గ్రేడ్




వార్త 8లో




www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 5 జనవరి 2025 పేజీలు : 8


# ఆరు చుక్కలతో అంధుల కోసం ప్రత్యేక లిపి

- అంధులకి బ్రెయిల్ లిపి వెలుగు రేఖ
- లూయిస్ బ్రెయిల్ 216 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**సూర్యాపేట అక్షిత బ్యూరో**

ఆరు చుక్కలతో అందుల కోసం ప్రత్యేక లిపిని కనిపెట్టి అందుల జీవితాల్లలో వెలుగులు నింపిన మహానుభావుడు లూయిస్ బ్రెయిల్ అని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో లూయిస్ బ్రెయిల్ 216 వ జన్మదిన వేడుకల లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలాన చేసి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చీకట్లో లాంతరు లేకుండా మనం నడవాలంటే భయం భయం గా ఒక్కోక్క అడుగు వేస్తూ నడుస్తాం కానీ అంధులు నిత్యం చీకటి తోనే గడుపుతారని అలాంటి వారి ఆశలను, ఆశయాలను తీర్చుటకు ప్రపంచాన్ని జయించుటకు ఒక్క లిపి ...మిగతా 2లో



## అన్నదాతకు అండగా మోడీ సర్కార్

వార్త 8లో



## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు గండి సాయి ఎంపిక

వార్త 8లో

## శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో ధనుర్మాస వేడుకలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్నం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకి రాముడు, శ్రీనివాసబాబు, పద్మ, భవాని, కళ్యాణి, సుకన్య పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



వార్త 2లో



## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వార్త 8లో

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
జిల్లా కేంద్రంలో పిల్లలచే రొడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ
- గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు
- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- భద్రత వారోత్సవాల వాల్ పోస్టర్ విడుదల

**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో**



రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్%఑% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహార సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్డ పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్డు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత అధికారులు అందరు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకొని, సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా లో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కోరారు. జిల్లాలో ప్రతిరోజు రాష్ట్ర భద్రతా మాస ఉత్సవాల మీద ప్రోగ్రామ్స్ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులతో స్లోగన్స్, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహించాలన్నారు. కుటుంబంలో ఎవరైనా రోడ్డు ప్రమాదంలో మరణిస్తే కుటుంబం మీద ఎలాంటి ప్రభావం చూపుతుందో అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. హెల్మెట్ ధరించి ర్యాలీలు కూడా నిర్వహించాలన్నారు. రాష్ట్ర భద్రత మాసోత్సవాల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా ట్రాఫిక్ డీసీపీ మల్లారెడ్డి, జడ్పీ సీఈఓ శోభా రాణి, ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సాయి కృష్ణా, జిల్లా రోడ్ల భవనాల శాఖ అధికారి బాల ప్రసాద్, జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# టెలి కమ్యూనికేషన్స్ అడ్వైజరీ డైరెక్టర్ గా షేక్ ఇమామ్ భాయ్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



టెలి కమ్యూనికేషన్స్ అడ్వైజరీ డైరెక్టర్ గా ఖమ్మం నియోజకవర్గం నుండి ఖమ్మం నగరం కు చెందిన ముస్లిం మైనార్టీ నేత షేక్ ఇమామ్ భాయ్ ని నియమించారు.నిన్న ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వైసీపీ పార్టీ లో నుంచి ఆయన నమ్మిన బంటుగా ప్రధాన అనుచరుడిగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా షేక్ ఇమామ్ భాయ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా నాకు బాధ్యతలు అప్పగించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం ఖమ్మం నగరం పరిధిలో బిఎస్ఎన్ఎల్ / ల్యాండ్ లైన్ లో మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వ రంగ సంస్థ బిఎస్ఎన్ఎల్ కస్టమర్ల పెంపు నాణ్యమైన సిగ్నల్స్ డేటా అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# ఆరు చుక్కలతో అంధుల కోసం ప్రత్యేక లిపి

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని తపించి బ్రెయిల్ లిపిని కనిపెట్టిన మహనీయుడు లూయిస్ బ్రెయిల్ అని తెలిపారు.ఆరు చుక్కలతోనే ప్రపంచం లోని అన్ని భాషలు నేర్చుకునేవిధంగా బ్రెయిల్ లిపిని తీర్చిదిద్దటం లూయిస్ బ్రెయిల్ కి మాత్రమే సాధ్యం అయిందని అన్నారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో అంధుల కోసం బ్రెయిల్ లిపి లో ఈ వి యం ద్వారా ఓటు వేసే హక్కు కల్పించి ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించటం జరిగిందని తెలిపారు. దురదృష్టవశాత్తు పుట్టుకతోగానీ, అనుకోని సంఘటనల వల్ల అంధత్వం రావటం చాలా బాధాకరమని అంధత్వం ఉందని మనో ధైర్యాన్ని కోల్పోకుండా సమాజం లో తక్కువ అనే భావన లేకుండా ధైర్యంగా ఉంటూ పది మందికి ఉపాధి కల్పించే స్థాయి కి ఎదగాలని ఆకాక్షించారు.అంధత్వం ఉన్నప్పటికీ పలువురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటం అలాగే వివిధ రంగాలలో ఉన్నత స్థాయి కి ఎదగటం చాలా అభినందనీయమని తెలిపారు.అంధత్వం లోపం కాదని ఉత్తమ ప్రతిభ చూపెట్టిన పలువురు ఉద్యోగులను జిల్లా అదనపు కలెక్టర్ సన్మానించారు.కుడకుడ యం పి పి ఎస్ కి చెందిన ఉపాధ్యాయుడు రవీందర్ మాట్లాడుతూ అంధులు విలువలతో ఒక్కరి మీద ఆధారపడకుండ స్వతంత్రంగా బ్రతకాలని అప్పుడు సమాజం మానవతా దృక్పధం తో సహాయం చేస్తారని తెలిపారు.

జిల్లా బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షులు ఐలాపురం యం పి పి ఎస్ స్కూల్ టీచర్ సోమయ్య మాట్లాడుతూ పట్టుదల తో ఏదైన సాధించవచ్చని, పెన్ పహాడ్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య అంధుల గొప్పతనం గురించి పాట పాడి ఉత్సాహపరిచారు.ఇమంపేట మోడల్ స్కూల్ గణితం మాస్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అంధులు అన్ని అవకాశలు ఉపయోగించుకుంటూనారని ప్రస్తుతం సాఫ్ట్ వేర్ జాబ్ లలో కూడా రాణిస్తున్నారని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా ఎస్ సి సంక్షేమ అధికారి లత, మెప్మా పి డి రేణుక , జిల్లా శిశు,మహిళా,వికలాంగుల తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో కమలాపూర్ కూడలి వద్ద రోడ్ షో

**కమలాపూర్, జనవరి 4 అక్షిత ప్రతినిధి:**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని టీ.జి.బి బ్యాంక్ మేనేజర్ శ్రీమతి సాయి హర్షిత గారి అధ్యక్షతన , తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కమలాపూర్ శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ గ్రామ కూడలి వద్ద రోడ్ షో నిర్వహించారు. ఇట్టి రోడ్ షో లో భాగంగా తమ బ్యాంక్ కల్పిస్తున్న ఋణసదుపాయాలు, డిపాసిట్ సేవలు, ఇన్సూరెన్సు సేవలు గురించి వివరించారు. తమ బ్యాంక్ తక్కువ వడ్డీతో ముద్ర లోన్స్, పి.యం.ఎఫ్.యం.ఈ లోన్స్, గృహ రుణాలు, వాహన రుణాలు, బిజినెస్ లోన్స్, విద్యా రుణాలు, మొదలైనవి అందచేస్తున్నామని వాటికి కావాల్సిన, సమర్పించవలసిన డాక్యుమెంట్స్ పత్రాల ను గురించి తెలిపారు , అలాగే డిపాసిట్స్ మీద అధిక వడ్డీ తమ బ్యాంక్ అందజేస్తున్నదని , అలాగే తమ బ్యాంక్ యస్.బి. ఐ లైఫ్ ఇన్సూరెన్స్ సేవలు ,యస్.బి.ఐ జనరల్ ఇన్సూరెన్స్




సేవలు , పి.యం. జె.జె.బి.వై ఇన్సూరెన్సు , పి.యం.యస్.బి. వై ఇన్సూరెన్సు , ఎ పి వై పెన్షన్ సేవలను అందజేస్తున్నదని రోడ్ షోకు వచ్చిన ఖాతాదారులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీ జి బి, ఉప్పల్ బ్రాంచ్ మేనేజర్ డేవిడ్ మహారాజ్ ,హబ్ జమ్మికుంట మేనేజర్ రాము, ప్రాసెసింగ్ అధికారి, బ్యాంక్ సిబ్బంది జాన్ డేవిడ్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరణ జనగామ ఎమ్మెల్యే



**చేర్యాల జనవరి 4 అక్షిత ప్రతినిధి:**

నూతన సంవత్సరం సందర్భంగా, శనివారం జనగామ ఎమ్మెల్యే క్యాంప్ అఫిస్ లో బిఆర్ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు శివగారి అంజయ్య,రాజేష్ గౌడ్,ఏర్పుల మహేష్, భిక్షపతి, గర్నేపల్లి చంద్రం,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాక జాతాలకు ఖమ్మంలో ఘన స్వాగతం

## -ఈనెల 5 నుండి 8 వరకు కాకినాడలో జరుగు యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

యుటిఎఫ్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయ్యాయి. యుటియఫ్ స్వర్ణోత్సవ రాష్ట్ర మహాసభలు ఈనెల 5 నుండి 8 వరకు కాకినాడలో జరుగుతున్నాయని, ఉమ్మడి రాష్ట్రంలో రెండవ మహాసభ ఖమ్మంలో తొమ్మిదవ మహాసభ హైదరాబాద్ లో పదకొండవ మహాసభ నల్గొండ నందు జరిగాయని ఈ మూడు మహాసభల పతాకాలను జాతాలో కాకినాడ తీసుకెళ్తున్నామని టియస్ యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చావ రవి ఎ వెంకట్ తెలియజేశారు. శనివారం స్థానిక మంచి కంటి ఫంక్షన్ హాల్ నందు జరిగిన ప్రెస్ మీట్ ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలుగా హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా యుటిఎఫ్ పయనిస్తున్నదని, ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఉపాధ్యాలు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని విద్యా కమిషన్ ద్వారా విద్యా రంగంలో అవసరమైన మార్పులు చేసి ప్రభుత్వ




విద్యారంగాన్ని కాపాడాలని వారు కోరారు. పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలన్నిటినీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి.నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరొకసారి గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

## జాతాకు ఘన స్వాగతం పలికిన యుటియఫ్ శ్రేణులు

హైదరాబాద్ నల్గొండ జాతాలకు వరంగల్ క్రాస్ రోడ్ దగ్గర జిల్లా యుటియఫ్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ర్యాలీగా ఖమ్మం నగరంలోనికి జాతా ప్రవేశించనైనది. అనంతరం ఖమ్మం జిల్లా జాతాను కలుపుకొని వైరా, తల్లాడ, కల్లూరు, సత్తుపల్లి మీదుగా పతాక జాతా వెళ్ళింది. ఆయా సెంటర్ల వద్ద ఉపాధ్యాయులు ఘనమైన స్వాగతం పలికారు. సీనియర్ నాయకులు జియావుద్దీన్ జెండా ఊపి జిల్లా జాతాను ప్రారంభించారు. ఈ జాతాలో టియస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్.రంజాన్ పారుపల్లి నాగేశ్వరరావు జివి నాగమల్లేశ్వరరావు బి.వెంకన్న షమి రాంబాబు రాందాస ఉద్దండ్ సురేష్ నాగేశ్వరరావు సుధాకర్ నవీన్ కుమార్ అరవింద్, శ్రీనివాసరావు, గురవయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసిన ఎడ్ల కవిత.



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ను నూతన సంవత్సరం సందర్భంగా నంది నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎడ్ల కవిత.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 2025 లో పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే రానున్న రోజులలో జరిగే స్థానిక సంస్థలు జిహెచ్ఎంసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

# టెలి కమ్యూనికేషన్స్ అడ్వైజరీ డైరెక్టర్ గా బానోత్ రంజిత్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

టెలి కమ్యూనికేషన్స్ అడ్వైజరీ డైరెక్టర్ గా పాలేరు నియోజకవర్గం నుండి ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కి చెందిన బానోత్ రంజిత్ నాయక్ ని నియమించారు.నిన్న ఎంపి క్యాంప్ ఆఫీసులో ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాంరెడ్డి చేతుల నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా రంజిత్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి టెలి కమ్యూనికేషన్ అడ్వైజర్ మెంబెర్ గా నాకు బాధ్యతలు అప్పగించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎంపీ రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.పాలేరు నియోజకవర్గం పరిధిలో బిఎస్ఎన్ఎల్ మొబైల్ లో ల్యాండ్ లైన్ సర్వీసులు నాణ్యవంతమైన సేవలందించేందుకు బిఎస్ఎన్ఎల్ కస్టమర్ల పెంపు కి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.



# పంచతంత్ర పాఠశాలలో కంటి పరీక్షలు

చేర్యాల జనవరి 4 అక్షిత ప్రతినిధి: చేర్యాల పట్టణంలోని పంచతంత్ర పాఠశాలలోని విద్యార్థులకు శనివారం రిషి క్లినిక్ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. పాఠశాలలు చదువుతున్నటువంటి విద్యార్థులకు కంటి పరీక్షలు చేసి తగిన సూచనలు చేశారు. మరియు తల్లిదండ్రులకు కూడా కంటి పరీక్షల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బాలకిషన్, ప్రిన్సిపల్ శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# అలరించిన మదీనా తుల్ ఉలూమ్ మదర్సా పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం లో గల మదీనా తుల్ ఉలూమ్ మదర్సా లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం వందలాది మంది విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. మదర్స ప్రారంభించి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా నిర్వహించిన అపూర్వ సమ్మేళనంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి పూర్వ విద్యార్థులు సమ్మేళనానికి హాజరయ్యారు. బాల్యంలో మదర్సా లో చదువుకున్న రోజుల్లోనే గత స్మృతులను గుర్తు చేసుకుని ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. హాఫీజ్ కోర్సులు పూర్తిచేసి పలు ఆధ్యాత్మిక పాఠశాలల్లో మసీదుల్లో ఉద్యోగాలు చేస్తున్న మిత్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం తమకు విద్యాబోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మదర్సా వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాద్రి రషాది,మౌలానా అహ్మద్ నద్వి లు మాట్లాడుతూ గత 50 ఏళ్లుగా వేద విద్యార్థులకు ఉచితంగా విద్య తో



పాటు వసతి కల్పిస్తూ వారిలో ఆధ్యాత్మిక నైతిక విలువలు జీవనోపాధి కల్పించడమే మదర్సా లక్ష్యంగా నడుపుతున్నామని పేర్కొన్నారు మదర్సా పూర్వ విద్యార్థులు ఉన్నత స్థాయి కి ఎదగడం సంతోషంగా ఉందన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న విద్యార్థులు మదర్సా అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఈ కార్యక్రమంలోహమీద్ మౌలానా పాల్గొన్నారు..

# ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు

**-లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి**

**-మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి**

**-ఖమ్మం లో వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం**

**-సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు**

**దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని**

**విలేకరుల సమావేశంలో డాక్టర్ కేఏ పాల్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని అభివృద్ధిలో దూసుకుపోతామని ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను మోసం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ విమర్శించారు. ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం సర్పంచ్ లు ఎంపీటీసీలు మేధావులతో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కే ఏ పాల్ మాట్లాడుతూ దేశ ప్రధానిగా మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం అయ్యారని, నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందని రైతాంగ సమస్యలు పరిష్కరించలేక అంబానీ ఆదాని బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రజలను పట్టించుకోకపోవటం మానేశారని దుయ్యబట్టారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు.బిజెపి ఆర్ఎస్ఎస్ వంటి శక్తుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పుల మయంగా మారిందని యాదాదికి లక్షన్నర కోట్ల అప్పు చేస్తుందని ప్రతినెల పదివేల కోట్లుకు పైగాఅప్పు చేస్తూ ప్రజల నెత్తిన భారం మోపుతున్నారని ఆరోపించారు.తమ్ముడు రేవంత్ రెడ్డి చేసే పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా తయారైందని నిరుద్యోగులకు 15 వేలు కాదు కదా కనీసం 15 పైసలు కూడా ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అమలు చేయటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని, తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.భద్రాచలం నుంచి ఖమ్మం వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు లేవని అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి



లు తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాకు తక్షణమే పదివేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 10 లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సీతారామ ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదని రైతులకు సాగు నీరు అందించడంలో ఇట్లు రేవంత్ రెడ్డి అటు ఖమ్మం జిల్లా మంత్రులు వైఫల్యం చెందారని దుయ్యబట్టారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయలేదని, కనీసం బాధితులను పరామర్శ కూడా నామమాత్రంగా ఓదార్చి చేతులు దులుపుకున్నారని, బాధ్యతలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించేందుకు సీఎం తో సహా 10మంది మంత్రులు వచ్చిన తను ఒక్కడినే ఒకవైపు చర్చల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు మీరు సిద్ధమా? అనే ఆయన సవాల్ చేశారు. తులం బంగారం, లక్ష రూపాయల సహాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు.

**100 రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా**

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలుపొందిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని డాక్టర్ కే ఏ పాల్ అన్నారు. ప్రజాశాంతి పార్టీ ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఏకగ్రీవంగా చేసుకునే బాధ్యత తను తీసుకుంటానని యువతీ యువకులు పెద్ద ఎత్తున తమ పార్టీని ఆదరించాలని వచ్చే ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. గెలిచిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విద్యా వైద్యం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తాగునీరు రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు వంద రోజుల్లో కల్పించి తీరుతామని సమావేశానికి వచ్చిన సర్పంచులకు భరోసాను ఇచ్చారు. ప్రజాశాంతి పార్టీలో ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని ఆయన పిలుపునిచ్చారు.

# కలక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయండి...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సీపీఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా కమిటీకి జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు అధ్యక్షత వహించగా... సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మొకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... జనగామ జిల్లాలో ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు 120 గజాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలని... ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇవ్వాలని జిల్లాలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టలు ఇచ్చి కనీస సౌకర్యాలు ఇవ్వాలని... జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జనవరి 6 న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదే విధంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నర్మెట్ట మండలం వెల్దండ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను హైకోర్టును ఆశ్రయించిన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరి అహల్య , సంబరాజు యాదగిరి, రాపర్తి సోమన్న, బొట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, పోతుకునూరి ఉపేందర్, రమేష్, భూక్య చందు నాయక్, ఎండి అజారుద్దీన్, యకన్న, ఎండి షబానా, బిట్ల గణేష్, చిట్యాల సోమన్న, బెల్లంకొండ వెంకటేష్, పాల్గొన్నారు.

# కార్పొరేటర్ శ్రీకాంత్ ను కలసిన రాఘవేంద్ర పాంచ జన్య వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్య వర్గం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర పాంచ జన్య అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీస్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ ను శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. రాఘవేంద్ర పాంచ జన్య అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కి నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు అభివృద్ధికి కృషి చేయాలని, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని సూచించారు. అపార్ట్మెంట్స్ వాసులందరికీ ఎల్లవేళల అందుబాటులో ఉంటూ సమస్యల పై స్పందిస్తూ, ప్రతి ఒక్కరూ సమిష్టిగా అభివృద్ధికి పాటుపడాలన్నారు. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ను అన్ని రంగాల్లో గణనీయంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేయడం జరుగుతుందని, స్థానికులకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర పాంచ జన్యఅపార్ట్మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్, అసోసియేషన్ సభ్యులు విజయ సారథి, రవి, శరత్ బాబు, ప్రకాష్ , రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణ బీసీల ద్రోహి...

## కల్వకుంట్ల కవితకు పదేళ్లపాటు బీసీలు గుర్తుకు రాలేదా...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బి ఆర్ ఎస్ పార్టీ ముమ్మాటికీ బీసీ ల ద్రోహి అని జనగామ జిల్లాలో కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. కల్వకుంట్ల కవితకు పదేండ్ల పాటు అధికారంలో ఉన్నపుడు గుర్తుకురాని బీసీలు ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డురంగ ఉందని వారు ఏద్దేవా చేసారు. శనివారం జరిగిన పత్రికా సమావేశంలో జనగామ జిల్లా బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ దూడల సిద్ధయ్య గౌడ్... యశ్వంతపూర్ మాజీ ఎంపీటీసీ బాలరాజు గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్, నీడిగొండ శ్రీనివాస్, వేముల వెంకట్ గౌడ్, ఎండీ మసూద్ దాచేపల్లి నర్సింగ రావు లు మాట్లాడారు...దేశంలో ఏ రాష్టంలో లేని విధంగా జనాభా దమాషా ప్రకారం బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో కులగణన



చేపట్టి, డెడికేషన్ కమిటీ ని ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని వారు తెలిపారు. బీసీ ల కోసం కవిత ధర్నాలు చేస్తాననడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని వారు అన్నారు. నిజంగా బీసీ ల పట్ల బి ఆర్ ఎస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బి ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీ కి ఇవ్వాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నామాల శ్రీనివాస్ గౌడ్, చెరుకూరి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, దేవరకొండ రమేష్, నల్లగొని కవిత, అవధూత శ్రీనివాస్, కంటెమ్ కర్ణాకర్, నల్లగొని వేణు, పెద్దటి యాదగిరి, సూత్రమే రామకృష్ణ, బేతి కృష్ణమూర్తి, దాచేపల్లి రాజయ్య, రాగిరి సత్యనారాయణ, నీల మల్లేష్, గోలి బుచ్చిరాజు, పెద్దటి శ్రీను, కుందేన మల్లేశం, బైరగొని కనకయ్య గౌడ్, గణపురం నగేష్, నల్లగొని నర్సింహులు గౌడ్, ఎండీ యూసుఫ్ పాల్గొన్నారు.

# నేడు దుర్గాపురం మదర్సాలో భారీ బహిరంగసభ

**ఉమ్మడి రాష్ట్రంలోనే పేరుగాంచిన ఆధ్యాత్మిక మదర్స స్వర్ణోత్సవ వేడుకలకు తరలి రావాలి......**

**మదర్సా వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాద్రి రషాది, మౌలానా అహ్మద్ నద్వి**



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురం లో గల మదీనా తుల్ ఉలూమ్ మదర్స స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా నేడు ఆదివారం సాయంత్రం భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు మదర్సా వ్యవస్థాపకులు మౌలానా అబ్దుల్ ఖాద్రి రషాది, మౌలానా అహ్మద్ నద్వి లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి తోపాటు పలువురు ఆధ్యాత్మిక గురువులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా మదర్సాలో చదివిన పూర్వ విద్యార్థులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు కోరారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**- రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సులు**

**- ఏర్పాటు చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్**

**ఉమ్మడి నల్గొండ అక్షిత బ్యూరో**

వాహనదారులు రోడ్డుపై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బోనగిరి జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామ పరిధిలో గల దివ్యపాల విద్యాలయంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. నెలరోజులపాటు జరిగేటువంటి భద్రత వారోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో 8, 9, 10 వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు, వాహనాలు ఎక్కి దిగేటప్పుడు, రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్లేటప్పుడు, సైకిల్ లపై వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులతో పాటు ప్రయాణం చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ ఉన్నవారు మాత్రమే డ్రైవింగ్ చేయాలని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా పట్టుబడిన వారికి చట్టరీత్యా



చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు లైసెన్స్ తో పాటు హెల్మెట్ కూడా తప్పనిసరిగా ఉపయోగించాలని తెలిపారు 18 సంవత్సరాల నుండి లైసెన్స్ లేనివారు మీసేవ సెంటర్లలో స్లాట్ బుక్ చేసుకొని



కార్యాలయాలకు వచ్చి లైసెన్సులు పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ వారోత్సవాలు నెల రోజులు పాటు కొనసాగుతాయని ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్తలు సమాధి డిపార్ట్మెంట్ వారు పాల్గొని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా తోడ్పాటు చేయాలని తెలియజేశారు.

# తుక్కుగూడ జిహెచ్ఎం రాములుపై దాడిని ఖండిస్తూ శేరిగూడ కాంప్లెక్స్ లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి :**

తుక్కుగూడ హెడ్మాస్టర్ కె.రాములు పైన జరిగిన చర్యను నిరసిస్తూ ఇబ్రహీంపట్నం మండలం లోని శేరిగూడ ప్రాథమిక స్థాయి మాథ్స్ కాంప్లెక్స్ మీటింగ్ వద్ద భోజన విరామ సమయంలోనల్ల బ్యాడ్జీలతో శనివారం రోజు ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఐ రాములు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వై రామకృష్ణ, పెర్క మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్, ఎస్కే జహీర్ ఆజాద్, అరుణ, భాగ్య శ్రీ, శ్రీనివాసు, నరసింహ, అండాలు, శైలజ, ఎస్టియు అధ్యక్షులు తిరుమలేష్, బి టి యఫ్ జిల్లా అధ్యక్షులు దామోదర్ , ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలంలోని గణితం ఉపాధ్యాయులు మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలియజేశారు భవిష్యత్తులో ఉపాధ్యాయులందరూ ఐక్యంగా ఉండాలని ,ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఎం.బి.సి ఛైర్మెన్ జేరిపేటి జైపాల్ ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉదయ్ కిరణ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్, మరియు టీమ్ యలమంచి సభ్యులు తెలంగాణ ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ ని కలిసి శాలువా కప్పి సత్కరించి నూతన సంవత్సరం సందర్భంగా శు భాకాంక్షలు తెలియచేయడం జరిగింది. పార్టీకి సేవ చేసే ప్రతీఒక్కరికీ తప్పకుండా పార్టీ గుర్తించి అవకాశాలు కల్పిస్తోంది అని యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాల తో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పని చేస్తున్న వారి టీం సభ్యుల ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అందరికీ నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# లూయి బ్రెయిలీ జయంతి వేడుకల్లో పాల్గొన్న గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజి వాకడే

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఆటోనగర్ లో గల లూయిస్ ఆదర్శ అందుల పాఠశాలలో లూయి బ్రెయిలీ 216వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లూయిస్ ఆదర్శ అందుల పాఠశాల వ్యవస్థాపకులు కి"శే నలివెల కుమారస్వామి సతీమణి నలివెల కళ్యాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే, కేయు ఈసీ మెంబర్ డాక్టర్ కె.అనితా రెడ్డి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహిస్తున్న ఆక్టివిటీస్ చాలా బాగున్నాయనీ, బ్లైండ్ పిల్లలకి మంచి ఫెసిలిటీ ఇస్తున్నారనీ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల అభివృద్ధి కోసం తానెప్పుడూ వెన్నంటే ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో,కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ మాజీ కార్పొరేటర్ ఎలగం లీలావతి సత్యనారాయణ, డోనర్ జెరోమ్ ఫాథర్, కైలాష్ యాదవ్, డెమో అనిల్ కుమార్ పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రత మాస వారోత్సవాలు...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

"జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు 2025 "జనవరి 1 నుండి జనవరి 31 వరకు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా పరిధిలోని ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, బస్ డ్రైవర్లు, వివిధ రకాల డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో లైసెన్స్ పై అవగాహన, డ్రైవింగ్ నియమాలు, వాహనాల యొక్క సరైన పత్రాలు గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం యొక్క స్లోగన్ "సడక్ సురక్ష అభియాన్– జాగ్రత్త" ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణాధికారి జీవి శ్రీనివాస్ గౌడ్, ఎ ఎం ఐ మహేష్, కుమార్, కానిస్టేబుల్ వెంకటేష్, సమద్, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ నెల మొత్తం నిర్వహించబడుతుంది.



# సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**–డా. కేవి కృష్ణారావు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని గత కొన్ని రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు మద్దతు తెలుపుతూ మాట్లాడారు. వారి న్యాయబద్ధమైన కోరికలు సమాన పనికి సమాన వేతనం లేదా పే స్కేల్ అయినా చేయాలి లేదా క్రమబద్ధీకరణ చేయడం ఆరోగ్య బీమా ఉద్యోగ భద్రత వంటివి కల్పించమంటున్నారు గానీ గొంతెమ్మ కోరికలు ఏమి కోరట్లేదని అన్నారు.2023లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి పిసీసీ ప్రెసిడెంట్ గా ఉండి మా గవర్నమెంట్ అధికారంలోకి వస్తే టీ తాగే లోపల సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నది మీరే కదా మీరు ఇచ్చిన హామీలను మీరే నెరవేర్చకపోతే ఎలా వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ట్రైబల్ వెల్ఫేర్ వారు 20 రోజులు సమ్మె చేస్తే సీతక్క వాళ్లకి క్రమబద్ధీకరణ చేపించారు.ఆశా వర్కర్లు సమ్మె చేస్తే వారి జీతాలు పెంచారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చమని అంటుంటే ఎందుకు నెరవేర్చట్లేదు వీళ్లేం పాపం చేశారు అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పెళ్ళూరి తదితరులు పాల్గొన్నారు.



# నేలకొండపల్లిలో ఇందిరా మహిళా స్త్రీ టీ సెంటర్ ను ప్రారంభించిన ఎంపీడీఓ యర్రయ్య

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండల కేంద్రంలో ఇందిరా మహిళా స్త్రీ టీ సెంటర్ ను నేలకొండపల్లి ఎంపీడీఓ యర్రయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆచర్లగూడెం నందిని గ్రామ సమాఖ్య స్వర్ణలత స్వయం సహాయక సంఘం గ్రూప్ లీడర్ జిల్లపల్లి సుభద్ర ఈ స్త్రీ సెంటర్ ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో డీపీఎం పొట్టపింజర రామయ్య మండలం ఏపీఎం అశోకరాణి ఎంఈవో చలపతిరావు మండల సమాఖ్య అధ్యక్షులు శ్రీలత గిర్దావర్ మధు పాండు రంగయ్య సీసీ పెద్దపాక వెంకటేశ్వర్రావు పాల్గున్నారు.



# గోవింద్ పెట్ గ్రామానికి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



**అక్షిత ప్రతినిధి ఆర్మూర్,**

ఆర్మూర్ మండలం గోవింద్ పెట్, గ్రామానికి నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, శనివారం సందర్శించారు. పలువురు కార్యకర్తల పెళ్లిళ్లకు వెళ్లకపోవడంతో వారి కుటుంబాలకు వెళ్లి వధూవరులను ఆశీర్వదించారు. అలాగే ఈమధ్య మృతి చెందిన కుటుంబాలు మాజీ ఉప సర్పంచ్ బండమీది గంగాధర్, మాతృమూర్తి, అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుల్లెట్ రమేష్ రెడ్డి, తండ్రి అడ్వకేట్ రాజ్వీర్, అనారోగ్యంతో మరణించారు. వారి ఇద్దరి ఇళ్లల్లోకి వెళ్లి ఆ కుటుంబాలకు ధైర్యం చెప్పి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట.ఆర్మూర్ బిజెపి నాయకులు కంచెట్టి గంగాధర్, గోవింద్ పెట్ బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అందుల మార్గ నిర్దేశకుడు లూయిస్ బ్రెయిలీ...!

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత...!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అంధుల మార్గనిర్దేశకుడు లూయిస్ బ్రెయిలీ అనిజిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి ఎన్. వసంతఅన్నారు.కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్ లో లూయిస్ బ్రెయిలీ 216 జన్మ దినోత్సవ వేడుకలను జిల్లా మహిళా శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా అధికారులు అంధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.నూతన సంవత్సరం సందర్భంగా దివ్యంగులతో అధికారులు కేక్ ను కట్ చేయించి దివ్యంగుల అంధులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అంధులకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన బ్రెయిలీ లిపి క్యాలండర్ ను ఆవిష్కరించారు. అనంతరం డిఆర్డీఓ మాట్లాడుతూ...దివ్యంగుల అంధులకు ప్రత్యేక లిపి ని కనిపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మార్గనిర్ధేశకుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు.లూయిస్ బ్రెయిలీ ని ఆదర్శంగా తీసుకొని ప్రతిభావంతులుగా ఎదగాలని, విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. దివ్యంగులు కోరిన విధంగా ఆసుపత్రులలో త్వరితగతిన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని, శాఖ పరంగా సదరం ధ్రువీకరణ పత్రాలు జారీ వేగవంతం చేస్తామని, ఉపకరణాలు, వాహనాలు, ల్యాప్ టాప్ లు అందేలా చూస్తామని, రుణాల మంజూరుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్, ఉప వైద్యాధికారి రవీందర్ గౌడ్, జిల్లా బాలిక విద్యా విభాగం అది గౌసియా బేగం, ఎన్.జి.ఓ. సాధిక్ అలీ, అంధదివ్యంగులు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయపోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని బాల భవన్ వద్ద పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సాంఘిక శాస్త్రంలో ప్రతిభ పాటవ పరీక్షలు తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఫోరం జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటయ్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే ప్రతిభ పాటవ పోటీలు పోటీ తత్వంతో కూడిన ఎగ్జామ్స్ నిర్వహించడం వలన విద్యార్థులు వారి నైపుణ్యతను మెరుగుపరచుకొని ఉన్నత చదువులు చదివి మెరుగు పడతారని ప్రపంచంలో ఇంటర్నెట్ తో పోటీపడే ఈ కాలంలో ఇలాంటి టాలెంట్ పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్




ఆఫీసర్ దేవరశెట్టి జనార్ధన్, శ్రావణ్ కుమార్, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల కిరణ్, ఫోరం సభ్యులు అమర్ కుమార్, బి. మేరీల, వి. సైదులు, జానయ్య, కే. శ్రీనయ్య, సంఘమిత్ర, కే. శ్రీనివాస్, ఎస్. జ్యోతి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సూర్యపేట పట్టణ ఎం ఈ ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణంలోని మంద కృష్ణ మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనుబంధ సంస్థ మందకృష్ణ మాదిగ సూచనలతో వారి అడుగుజాడల్లో నడుస్తున్న మాదిగ ఎంప్లాయిస్ ఫోరం పట్టణ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వలపట్ల కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కోశాధికారి చింత జాన్ విల్సన్, జిల్లా ఉపాధ్యక్షులు బరిపాటి ప్రభాకర్, పట్టణ మాజీ అధ్యక్షులు పిడమర్తి ప్రసాద్, డివిజన్ నాయకులు జానపాటి నాగయ్య, మామిడి స్వామి, పాల్గొని పట్టణ కమిటీని నియమించారు. ఎం ఈ ఎఫ్ పట్టణ కమిటీ నూతన గౌరవ అధ్యక్షులుగా వల్దాసు నాగేందర్, పట్టణ అధ్యక్షులుగా ఎర్ర వీరయ్య, ఉపాధ్యక్షులుగా పిడమర్తి నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా కనుకు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా దంతిగ సునీల్, కోశాధికారిగా ముల్కలపల్లి పరశురాములు, మహిళా కార్యదర్శిగా చిట్టిపాక సువర్ణ, కార్యవర్గ సభ్యులుగా గద్దల సునంద, దండు మహేశ్వరి తదితర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూతమనియమకానికి సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అన్ని వర్గాల ప్రజలకు అండగ నిలుస్తున్న మంత్రి సీతక్కకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**మంగపేట ,అక్షిత న్యూస్ :**

ములుగు జిల్లా మంగపేట మండలం కేంద్రంలోఈరోజురాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అదేశానుసారం, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ ధనసరి సూర్య , ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ పిలుపు మేరకు యూత్ కాంగ్రెస్ ఆత్మీయ సమావేశాన్ని మండల కెంద్రములో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్ ఆధ్వర్యములో సమావేశాన్ని ఏర్పాటు చేశారు కార్యక్రామాన్ని ఉద్దేశించి నరేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రతి ఒక్కరికి అండగ నిలవడం చాలా సంతోషకారమని అన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీస్కొస్తున్న ప్రతి ఒక్క పతకానికి ప్రజలు బ్రహ్మారధమ్ పడుతున్నారని అన్నారు మంత్రి సీతక్క నేత్రుత్వములో అటు రాష్ట్రములో ఇటు జిల్లాలో అభివృద్ధి కి నిలువెత్తు నిదర్శనముగా కనపడుతుంది అని అన్నారు అన్ని వర్గాల ప్రజల కళ్ళలో సంతోషం చూస్తున్నామని కొనియాడారు రానున్న స్థానిక ఎన్నికల్లో యువత ముందు ఉండి మండలములోన్ని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ చాత్తా చాటాలని ఆయన అన్నారు ఈరోజు మన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గొప్ప గొప్ప పనులు చాలు ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూడ్డానికి అని ఆయన కొనియాడారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న గొప్ప గొప్ప కార్యక్రమాలని గడప గడపకి చేర్చడములో యువత గా మనమంతా కీలక పాత్ర వహించాలని ఆయన అన్నారు…ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల గౌరవ అధ్యక్షులు భాను చందర్,పార్లమెంట్ లెవల్ సోషల్ మీడియా ఇంచార్జ్ మనివర్మ,ఉపాధ్యక్షులు కుర్సం రమేష్,ప్రధాన కార్యదర్శులు చెట్టుపల్లి ముకుందాం,బాడీశ ఆదినారాయణ,సీనియర్ యూత్ నాయకులు కప్ప ముకుందాం,నాగార్జున,శేఖర్,ఎడ్ల నరేష్,మూగల చంటి,ఎల్పి కిరణ్,గద్దల సాయి,మద్దెల ప్రవీన్,సాంబ మధు,సతీష్,మల్యాల నరేష్,మురళి,నాగేంద్రబాబు,అక్షయ్,వెంకటేష్,రాజు,అరవింద్,చంటి, తదితరులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 104ఏ ఆధ్వర్యంలో విద్యార్థులకు చలి కోట్లు పంపిణీ



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 104ఏ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు చలి కోట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104 ఏ జిల్లా అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు పలు క్లబ్ ల ద్వారా దేశంలో వివిధ రకాలుగా సేవలు అందించడం జరుగుతుందని మా క్లబ్ ద్వారా పాఠశాల విద్యార్థులకు చలి కోట్లు అందించడం నిరుపేద విద్యార్థుల్ని ఆదుకోవడంలో ముందుంటామని తెలియజేశారు వాసవి క్లబ్ కమిటీ సహకారంతో క్లబ్ ద్వారా ఇంకా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఎన్నెన్నో చేస్తామని అన్నారు. వాసవి క్లబ్ జిల్లా కోశాధికారి లకుమారపు పద్మజ వారి కుమారులు ఎన్నారై లకుమారపు ఆదిత్య, లకుమారపు సంతోష్ ల పుట్టినరోజు వేడుకల సందర్భంగా విద్యార్థులకు చలి కోట్లు పంపిణీ చేశారు పాఠశాల హెడ్మాస్టర్ గోలి పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, క్యాబినెట్ ట్రెజరీ వెంపటి శబరినాథ్, గో సేవ ఇన్చార్జి మిట్టపల్లి రమేష్, ఆర్ సి. సంతోష్, జెడ్ సి. శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి పాలవరపు భవాని తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మలకు వినతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రైతు సమస్యల పై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించిన రాష్ట్ర రైతాంగానికి న్యాయం చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. పై విషయాలను పరిశీలించినప్పుడు ఎం.ఎస్.పి. అమలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి ఎంతమాత్రం ఇష్టం లేదని ఎం.ఎస్.పి.ని. అమలు చేయలేమని నేరుగా చెప్పితే రైతుల నుండి వ్యతిరేకత వస్తుందని నగదు బదిలీ పేరుతో గతంలో వంట గ్యాస్ సబ్సిడీ ఇస్తామని చెప్పి నిధానంగా ఆ స్కీమ్ను ఎత్తేసినట్లు ఇప్పుడు ఎం.ఎస్.పి.ని నీరుగార్చే కుట్రలో భాగమే. యొక్క స్కీం అనేది తెలంగాణ ప్రభుత్వం గుర్తించి మన రాష్ట్రంలో పిడీఎస్ స్కీం అమలుకు అవకాశం ఇవ్వకుండా రైతుల పంటలకు గిట్టుబాటు ధలర చట్ట, చేయాలని గత 4 సం.రాల నుండి పోరాడుతున్న రైతుల పోరాటానికి తెలంగాణ ప్రభుత్వం మద్దత్తు తెలుపాలని తద్వారా వ్యవసాయాన్ని రక్షించాలని తెలంగాణ రైతు సంఘం కోరుతున్నదన్నారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో తెలంగాణ రైతు సంఘం కన్వీనర్ మోర్తాల చందర్ రావు వర్ల చంద్రశేఖర్, బాషిపాక రమేష్, కూస సంపత్ కుమార్, గోన కుమారస్వామి, నాగూర్ల శంకర్రావు, జెండా రాజేష్, మోర్త్రాల రవీందర్, నరసయ్య, తిరుపతి, రవి పాల్గొన్నారు.



# అన్నదాతకు అండగా మోడీ సర్కార్

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

రైతులకు మోడీ సర్కార్ నూతన సంవత్సర కానుకగా పీఎం కిసాన్ సన్మానిధి ఆర్థిక సహాయాన్ని ఆరు వేల నుంచి పది వేల రూపాయలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్న సందర్భంగా మండలంలోని పెరుకవేడు గ్రామ బిజెపి పార్టీ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి రైతులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా శక్తి కేంద్రం అధ్యక్షుడు నిమ్మల అనిల్ మాట్లాడుతూభారత ప్రధాని నరేంద్ర మోడీ రైతుల పక్షపాతి అని రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని నూతన సంవత్సర కానుకగా పది వేల రూపాయలకు పెంచడం హర్షించదగ్గ విషయమని, రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడమే కాకుండా మద్దతు ధరలను ఇస్తూ ఎరువులు వ్యవసాయ పనిముట్లుకు సబ్సిడీని అందిస్తూ రైతుల అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు అబ్బోజు సుధాకర్, నిమ్మల అనిల్, రాసాల రాకేష్, నిమ్మల నవీన్ మరియు గ్రామ రైతులు యువ రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు గండి సాయి ఎంపిక

-మరిపెడ మోడల్ స్కూల్ విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ

-జిల్లాస్థాయి పోటీల్లో తృతీయ స్థానంలో విజయం..

**మరిపెడ అక్షిత ప్రతినిధి :-**

మరిపెడ మోడల్ స్కూలుకు చెందిన పదవ తరగతి విద్యార్థి గండి సాయి గౌడ్ రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో ఎంపికయ్యాడు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులో గండి సాయి గౌడ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులు తృతీయ స్థానంలో విజయం సాధించి రాష్ట్రస్థాయి సోషల టాలెంట్ టెస్ట్ కి ఎంపికైనట్లు మరిపెడ ఎంఈఓ అనితా దేవి తెలిపారు. మరిపెడ ఉన్నత పాఠశాలలో బహుమతులను ప్రకటించారు. ఇటీవల మండల స్థాయిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. టాలెంట్ టెస్ట్ నిర్వహించడంలో భవిష్యత్ తరాలకు ఇది ఎంతో ఉపయోగమన్నారు. అంతేగాక ఇలాంటి టెస్టుల ద్వారా వార్షిక పరీక్షలు తదితర ఎంట్రెన్స్ టెస్టులకు ఇది ఎంతో విద్యార్థులకు ఉపయోగకరమన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**మరిపెడ, అక్షిత ప్రతినిధి:-**

వాహనదారులు సేఫ్టీకి ప్రాధాన్యత ఇవ్వాలని తమపైన ఆధారపడిన కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం ఆలోచించాలని మరిపెడ సెకండ్ ఎస్సై గంధ్ర సంతోష్ అన్నారు.శనివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని వాహనదారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.రోజురోజుకు వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో రోడ్డు భద్రతపై ప్రతి ఒక్క వాహనదారుడు శ్రద్ధ వహించాలని,ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సేఫ్టీకి ప్రాధాన్యత ఇస్తూ వాహనాలు నడపాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ఇన్సూరెన్స్ ప్రీమియం సమయం ప్రకారం చెల్లించాలని,నిబంధనలు పాటించని వారిపైన ప్రస్తుత చట్టం ప్రకారం అధిక జరిమానా పడే అవకాశం ఉన్నందున జాగ్రత్త వహించాలని వాహనదారులను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ కాటయ్య, కానిస్టేబుల్ సందీప్,వాహనదారులు,తదితరులు పాల్గొన్నారు.

# సనా ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ బీ ప్లస్ గ్రేడ్

## సనా ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయస్థాయిలో గుర్తింపు

## గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో విద్యనందిస్తాం

## కళాశాల చైర్మన్ ఎండి నజీరుద్దీన్, డైరెక్టర్ నౌమన్




**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా న్యాక్ బృందాలు తనిఖీలు నిర్వహించారు. కళాశాలలోని విద్యా ప్రమాణాలు, భౌతిక వసతులు, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, అధ్యాపకుల అర్హతలు కళాశాల యాజమాన్యం కల్పించే సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. కళాశాల నిర్వహణ తీరుపై సంతృప్తి చెందిన న్యాక్ బృందం కళాశాలకు న్యాక్ బీ ప్లస్ గ్రేడ్ ప్రకటించినట్లు కళాశాల చైర్మన్ ఎండి నజీరుద్దీన్ కళాశాల డైరెక్టర్ నౌమన్ వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాలకు జాతీయస్థాయిలో గుర్తింపు రావడం పట్ల కళాశాల యాజమాన్యం విద్యార్థులు అధ్యాపకులు కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం కళాశాల చైర్మన్ నజీరుద్దీన్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యనందిస్తున్నామన్నారు. కళాశాల ఆవిర్భావం నుండి నేటి వరకు వేలాదిమంది విద్యార్థులు సాంకేతిక విద్యను పూర్తి చేసి ఉన్నత స్థానాలకు ఎదిగారు అన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో కళాశాలకు అటానాలమస్ హెూదాను సాధించి నగరాల్లో ఫీజు చెల్లించలేని పేద విద్యార్థులకు సనా కళాశాలలో నగరాలకు దీటుగా ఉచితంగా ఉన్నతమైన సాంకేతిక విద్యను అందిస్తామన్నారు. న్యాక్ హెూదా రావడానికి కృషిచేసిన అధ్యాపకులకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపల్ సిహెచ్ఎస్ నాగప్రసాద్, టీపిఓ నాగేందర్, న్యాక్ కోఆర్డినేటర్లు ఏం సురేష్, ఎండి జానీ పాషా, ఎస్ నాగరాజు, జ్యోతిర్మయి, రఫియా, సుల్తానా, సమియోద్దీన్, ఏజాజ్ హస్మి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి చేయూత..

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**



కుత్బుల్లాపూర్.నియోజకవర్గం,నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మధురా నగర్ కాలనీలో నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ధ్వజ స్తంభ నిర్మాణం కొరకు మధురా నగర్ కాలనీ ఫేస్-2 కు చెందిన జి.వెంకటేశ్వర రావు,మహాలక్ష్మి కుమారుడు ఆదర్శ్ 2 లక్ష్యల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు, కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదురా నగర్ కాలనీలో నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం దాతల సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు,దాతలు వస్తురూపేనా,ధనరూపేణా సమర్పించాలని విజ్ఞప్తి చేశారు,ఆలయ ధ్వజ స్తంభం నిర్మాణానికి 2 లక్ష్యల రూపాయలు సమర్పించిన జి.వెంకటేశ్వర రావు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు,ఆలయ నిర్మాణంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రావు,రాంబాబు,మద్దయ్య,రామ లక్ష్మారెడ్డి,వెంకయ్య తదితరులు పాల్గోన్నారు...

# ఎరువుల వాడకం తగ్గించాలి

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్



**నడిగూడెం,అక్షిత న్యూస్ :**

వరి పంటలో ఎరువుల వాడకం తగ్గించాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం నడిగూడెంలో చల్లుడు పద్ధతిలో సాగు చేస్తున్న వరి పైరును పరిశీలించారు. వాతావరణంలో మార్పుల వల్ల జింక్ శాతం లోపించిందని.సిలేటెడ్ జింకు స్ప్రే చేయాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కోదాడ కోదాడ వ్యవసాయ సహాయక సంచాలకులు డి.ఎల్లయ్య, నడిగూడెం ఏఈఓ యన్.పిచ్చయ్య, రైతులు పాల్గొన్నారు..